RNI NO: TEL/TEL/2009/28544

సంపుటి : 18
సంచిక : 97
Vol : 18
Issue : 97



# పీపుల్స్ డైరీ

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

కరీంనగర్, మంగళవారం 9 జూన్ 2026
Karimnagar, Tuesday 9 June 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00



WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859




# రబీలో చారిత్రాత్మక మైలురాయి

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్:** వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రం మరో చారిత్రాత్మక మైలురాయిని అధిగమించింది. 2025–26 యాసంగి (రబీ) సీజన్‌కు సంబంధించి దేశవ్యాప్తంగా వరి సాగు విస్తీర్ణంలో, ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని ప్రణాళికశాఖ నివేదిక స్పష్టం చేసింది. సాధారణంగా నీటి కొరత కారణంగా దేశంలోని మెజారిటీ రాష్ట్రాల్లో వానాకాలం (ఖరీఫ్)తో పోలిస్తే యాసంగిలో వరి సాగు చాలా తక్కువగా ఉంటుంది. కానీ తెలంగాణలో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి.

రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాసంగిలో రికార్డు స్థాయిలో 59.90 లక్షల ఎకరాల్లో వరి సాగైనట్లు నివేదిక వెల్లడించింది. దేశం మొత్తం మీద జరిగిన యాసంగి వరి సాగు

(మిగతా 2లో...)

- వరిసాగు, కొనుగోళ్లలో తెలంగాణ రికార్డు
- దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో రాష్ట్రం
- ప్రభుత్వ విధానాలే కారణమంటున్న నిపుణులు

# భారత నగరాలకు సవాల్



**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ :** ప్రకృతి గమనంలో వస్తున్న ఆకస్మిక మార్పులు మానవాళికి పెద్ద సవాలుగా మారుతున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో సంభవిస్తున్న అసాధారణ మార్పుల వల్ల ఎల్ నినో పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ ప్రభావంతో రాబోయే రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా వాతావరణ సమతుల్యత దెబ్బతినబోతోందని అంతర్జాతీయ వాతావరణ సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. దీని ప్రభావం వల్ల ఒకే సమయంలో భూమిపై కొన్ని ప్రాంతాలు తీవ్రమైన నీటి ఎద్దడిని ఎదుర్కొంటే, మరికొన్ని ప్రాంతాలు అకాల వర్షాలతో మునిగిపోనున్నాయి.

ముఖ్యంగా భారతదేశంలోని ప్రధాన నగరాలపై ఈ ప్రభావం గట్టిగా ఉండబోతోందని నివేదికలు హెచ్చరిస్తున్నాయి. ప్రపంచ దేశాల వాతావరణాన్ని నిర్దేశించే పసిఫిక్ మహాసముద్ర ఉపరితలం ప్రస్తుతం విపరీతంగా వేడెక్కుతోంది. వాతావరణ శాస్త్ర పరిభాషలో దీనిని 'ఎన్నో' ఉష్ణ దశ అంటారు. సముద్రపు నీరు అసాధారణంగా వేడెక్కడం వల్ల వర్షపు మేఘాలను మోసుకెళ్లే గాలుల దిశ మారిపోతుంది. సాధారణంగా వాతావరణ సూచీ ప్రకారం ఈ ఉష్ణోగ్రత 0.5 డిగ్రీల సెల్సియస్ దాటితేనే ఆందోళనకరంగా భావిస్తారు. అయితే ప్రస్తుత

(మిగతా 2లో...)

- ఎల్‌నినో ప్రభావంతో పొంచిఉన్న విపత్తు
- హైదరాబాద్, ఢిల్లీ సహా పలు నగరాలకు తలెత్తనున్న నీటి ఎద్దడి
- తగ్గనున్న సాధారణ వర్షపాతం
- దెబ్బతిననున్న వాతావరణ సమతుల్యత
- పలు ప్రాంతాల్లో భారీ తుపాన్లకు ఛాన్స్
- ప్రపంచ వ్యాప్తంగా సంక్షోభం తప్పదా...?

# పెళ్లికి ముందు సెక్స్ వ్యక్తిత్వానికి మచ్చ కాదు



- పరస్పర అంగీకారంతో ఆ సంబంధాన్ని తప్పుగా చూడలేం
- పెళ్లి పేరుతో మోసం చేసినట్టు యువకుడిపై ఆరోపణ
- క్యారెక్టర్ లేదని ఉద్యోగం నిరాకరించి పోలీస్ బోర్డు
- సుప్రీంకోర్టును ఆశ్రయించిన ట్రైనీ కానిస్టేబుల్
- కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పు

2వ పేజీలో..



# వసూళ్లకు వేళాయే.. ఆ ఎంఈఓకు చేతి దురద..!?

- పాఠశాలల లొసుగులే అతడికి కాసులపంట
- హన్మకొండ జిల్లాలో ఓ ఎంఈఓ ఆగడాలు అంతాఇంతా కాదు
- అడ్డూ అదుపూ లేని వసూళ్లకు కళ్లెం వేసేదెవరు?
- పాఠశాల అనుమతులు, రెన్యువల్‌కు చేయి తడపాల్సిందే
- విద్యాసంవత్సరం మొదలవుతున్న తరుణంలో తనిఖీలు
- బహుళ అంతస్తులు, ఫైర్ సేఫ్టీ, ఆట స్థలాలు లేని పాఠశాలలే టార్గెట్
- తనిఖీల పేరిట పెద్ద మొత్తంలో వసూళ్లు చేస్తున్న ఎంఈవో
- తుది నిర్ణయం తనదే అంటూ బెదిరింపులు?
- అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు లేకుండా వసూళ్లు
- హన్మకొండ జిల్లా వ్యాప్తంగా ఇదే తంతు??

2వ పేజీలో..

తనిఖీల పేరుతో బెదిరింపుల నాటకం... తెరవెనుక సాగుతోంది వసూళ్ల యాగం... నియమాలు కాగితాలకే పరిమితమైపోయి, నిజాయితీ నలుదిశలా నిశ్శబ్దమైపోయింది... ఆటస్థలం లేని ఆవరణల్లో బాల్యం బంధీ... భద్రత లేని భవనాల్లో భవిష్యత్తు ఖైదీ... ఫైర్ సేఫ్టీ లేకున్నా ఫర్వాలేదంటూ, లంచాల మత్తులో చట్టాలు మౌనమయ్యాయి... విద్య వెలుగులు పంచాల్సిన పాఠశాలల్లోని లొసుగులు ఆసరా చేసుకుని, వసూళ్ల వలలు విసిరే వేళ వచ్చింది... నిబంధనలు పాటించని స్కూళ్ల అధికారులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి...

- పీపుల్స్‌డైరీ ప్రతినిధి వరంగల్

# దారి తప్పుతున్న డ్రైవింగ్ స్కూల్?

పీపుల్స్‌డైరీ ప్రతినిధి వరంగల్

వివరాలు : మస్ట్రో సంచికలో

- వరంగల్ నగరంలో డ్రైవింగ్ సర్టిఫికెట్‌ల దందా
- హెవీ మోటార్ వెహికిల్ లైసెన్సుకు సర్టిఫికెట్ తప్పనిసరి
- ఆర్టీఏ కార్యాలయాల్లో చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు
- భారీ వాహనం టెస్ట్ డ్రైవ్ లేకుండా లైసెన్స్ కేటాయింపు
- హసన్ పర్తి, ఎర్రగట్టుగుట్ట వద్ద ఓ డ్రైవింగ్ స్కూల్ నిర్వాకం
- సర్టిఫికెట్ పేరుతో దోచుకుతింటున్న యాజమాన్యం
- సరిపడ గ్రౌండ్ లేకున్నా నిర్వహణకు అనుమతులు
- రిజిస్టర్‌లో కేవలం సంతకాలతో హాజరు... సర్టిఫికెట్లు కేటాయింపు
- నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు
- ఉమ్మడి జిల్లా ఆర్టీఏ కార్యాలయాల్లో ఆగని లైసెన్సుల దందా

వివరాలు : 2వ పేజీలో...

# పీఆర్ఎస్ వ్యవస్థలో భారీ మార్పులు

- 40 ఏండ్ల నాటి పాత రిజర్వేషన్ సిస్టంకు కొత్త సొబగులు
- ఆగస్టు నుంచి అమలులోకి వచ్చే అవకాశం



# ఒక్కసారిగా మారిన వాతావరణం



- తెలంగాణను తాకిన రుతుపవనాలు
- రెండుమూడు రోజుల్లో తెలుగురాష్ట్రాల్లో పూర్తిగా విస్తరించే అవకాశం

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** ఎండల తీవ్రతతో నిప్పుల కుంపటిలా మారిన తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ అత్యంత చల్లని కబురు చెప్పింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు తెలంగాణలోకి కూడా అధికారికంగా ప్రవేశించాయి. ఇప్పటికే కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాల్లో పూర్తిగా విస్తరించిన ఈ రుతుపవనాలు.. వేగంగా కదులుతూ ఏపీ, మహారాష్ట్రల్లోని దాదాపు 30 శాతం ప్రాంతాన్ని ముంచెత్తాయి. సోమవారం పశ్చిమ మధ్య, తూర్పు మధ్య అరేబియా సముద్రంతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలోని మరికొన్ని ప్రాంతాల్లోకి ఇవి మరింతగా విస్తరించినట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది.

హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం.. జూన్ 8వ తేదీ నాటికి నైరుతి రుతుపవనాల ఉత్తర పరిమితి పయనం ఖగోళ అక్షాంశాల వెంబడి అత్యంత క్రియాశీలంగా సాగుతోంది. ఈ రుతుపవన రేఖ ప్రస్తుతం హర్నాయ్, సోలాపూర్, కలబురగి, నంద్యాల, చెన్నై మీదుగా బంగాళాఖాతం, కైలాషహర్, లాండింగ్, ఉత్తర లఖింపూర్ గుండా దేశంలోని ఇతర ఈశాన్య ప్రాంతాలకు విస్తరించింది. రుతుపవనాల కదలికలు (మిగతా 2లో...)

# ఆ ఎంఈఓకు చేతి దురద!?

పీపుల్స్‌డైరీ ప్రతినిధి వరంగల్

- పాఠశాలల లొసుగులే అతడికి కాసులపంట
- హన్మకొండ జిల్లాలో ఓ ఎంఈఓ ఆగడాలు అంతాఇంతా కాదు
- అడ్డూ అదుపూ లేని వసూళ్లకు కళ్లెం వేసేదెవరు?
- పాఠశాల అనుమతులు, రెన్యువల్‌కు చేయి తడపాల్సిందే
- తనిఖీల పేరిట పెద్ద మొత్తంలో వసూళ్లు చేస్తున్న ఎంఈవో

విద్యాసంవత్సరం మొదలవుతున్న తరుణంలో విద్యా శాఖా అధికారులు వసూళ్ళ పర్వం మొదలు పెట్టారు. పాఠశాల అనుమతులకు, రెన్యువల్, ఆట స్థలాలు లేని పాఠశాలలు, ఫైర్ సేఫ్టీ పాటించని బహుళ అంతస్తుల పాఠశాలలపై చర్యలు తీసుకోకుండా యాజమాన్యాలు ఇచ్చే లంచాలకు ఎగబడుతూ ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారని ప్రచారం సాగుతుంది. ఇక హన్మకొండ జిల్లాలో ఓ ఎంఈవో ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని తెలుస్తుంది. కొన్ని నూతన పాఠశాలలకు ఎటువంటి అనుమతులు లేకున్నా, బహుళ అంతస్తుల్లో తరగతి గదులు నిర్వహించటానికి అనుమతులు కేటాయించినట్టు తెల్సింది. బహుళ అంతస్తుల్లో విద్యార్థులకు ఏదైనా అగ్ని ప్రమాదాలు సంభవిస్తే కనీస జాగ్రత్తలు పాటించని పాఠశాలలు, మరి కొన్ని ఇక పాఠశాల ప్రాంగణంలో ఉండాల్సిన ఆట స్థలం ఎక్కడో మరో చోట చూపించి అనుమతులు పొందిన పాఠశాలలు మరెన్నో ఉన్నట్టు సమాచారం. కనీస అనుమతులు లేకుండా తాత్కాలిక అనుమతులతో సరిపెట్టుకుంటున్న పాఠశాలలే టార్గెట్‌గా ఉదయం మొదలు సాయంత్రం వరకు అదే పనిగా ఒక్కో రోజు ఒక్కో పాఠశాల తనిఖీ నిర్వహిస్తూ పాఠశాల యాజమాన్యాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని విశ్వసనీయ సమాచారం. ఈ విషయాలు బయటకు పొక్కకుండా జాగ్రత్తలు పడుతూ యజమానులు నిమ్మకుండి పోతున్నారని తెల్సింది. ఇక సంబంధిత అధికారి భయానికి అడిగినంత సమర్పించుకుని సైలెంట్ అవుతున్నట్టు తెలుస్తుంది. ఎందుకంటే తుది నిర్ణయం ఆయనదేనట. నయీం నగర్ ప్రాంతంలో ఓ పాఠశాలకు ఆటస్థలం, ఫైర్ సేఫ్టీ లేకుండానే పాఠశాల బహుళ అంతస్తులో తరగతులు నడపటానికి పూర్తి అనుమతులు విద్యాశాఖ అధికారులు కేటాయించారని బాహాటంగా ప్రచారం సాగటం కొసమెరుపు

### అన్నీ అక్కడే

ఇక పాఠశాల విషయానికొస్తే నామ మాత్రపు అనుమతులు, ఆట స్థలం, బహుళ అంతస్తులు, ఫైర్ సేఫ్టీ లేకుండా కనీస జాగ్రత్తలు పాటించకుండా ఆదాయమే ధ్యేయంగా నడుస్తున్నట్టు సమాచారం. అటు అధిక ఫీజులు వసూలు చేస్తూ డొనేషన్లు అంటూ పుస్తకాల నుండి మొదలు విద్యార్థుల కాళ్లకు తొడిగే సాక్సుల వరకు పాఠశాల లోనే కొనుగోలు చేయాలనే నిబంధనలు ఉంటున్నాయి. కేటాయించిన ధర కంటే రెట్టింపు వసూలు చేస్తూ అక్రమంగా విద్యార్థుల తల్లితండ్రుల రక్తాన్ని పీలుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోకుండా అధికారుల స్వలాభం కోసం విచ్చలవిడి అనుమతులు కేటాయించి యాజమాన్యాల చేతుల్లో కీలు బొమ్మలుగా మారుతున్న అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు, విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

## ఉమ్మడి జిల్లా ఎంఈవోల అక్రమ వసూళ్లు
వివరాలు : వచ్చే సంచికలో

# పెళ్లికి ముందు సెక్స్ వ్యక్తిత్వానికి మచ్చ కాదు..

- పరస్పర అంగీకారంతో ఆ సంబంధాన్ని తప్పుగా చూడలేం
- పెళ్లి పేరుతో మోసం చేసినట్టు యువకుడిపై ఆరోపణ
- క్యారెక్టర్ లేదని ఉద్యోగం నిరాకరించి పోలీస్ బోర్డు
- సుప్రీంకోర్టును ఆశ్రయించిన ట్రైనీ కానిస్టేబుల్
- కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పు



పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ : పెళ్లికి ముందు శారీరక సంబంధాలపై సర్వోన్నత న్యాయస్థానం సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇద్దరు మేజర్ల పరస్పర అంగీకారంతో శారీరక సంబంధం పెట్టుకుంటే దానిని చట్టపరంగా తప్పుగా చూడలేమని పేర్కొంది. కేవలం లైంగిక సంబంధాల ఆధారంగా ఓ వ్యక్తి క్యారెక్టర్‌ను తప్పుబట్టలేమని, అది రాజ్యాంగం వారికి కల్పించిన హక్కు అని తేల్చిచెప్పింది. ఈ మేరకు తెలంగాణకు చెందిన తిరుపతి అనే ఓ ట్రైనీ కానిస్టేబుల్‌కు పోస్టింగ్‌ను నిరాకరించడాన్ని జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం తప్పుబట్టింది. ప్రేమలో ఉన్న ప్రతి బంధం వివాహం వరకు వెళ్లకపోవచ్చని, అంతమాత్రాన వారికి నైతికత లేదని ఎలా నిర్ణయిస్తామని వ్యాఖ్యానించింది.

పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన గాజుల తిరుపతి.. 2014లో తనకు పరిచయం ఉన్న యువతితో పెళ్లి చేసుకుంటానని చెప్పి శారీరక సంబంధం పెట్టుకున్నాడనే ఆరోపణలతో క్రిమినల్ కేసు నమోదయ్యింది. ఈ నేపథ్యంలో అతడి ప్రవర్తన సరిగ్గా లేదంటూ తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు పోస్టింగ్ ఇవ్వడానికి నిరాకరించి, నియమాకాన్ని రద్దుచేసింది. దీంతో అతడు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసి, ఈ విషయం 2015లో లోక్ అదాలత్‌లో పరిష్కరించుకున్నామని, తన దరఖాస్తు ఫారంలో ఈ కేసు గురించి వెల్లడించినట్టు వివరించాడు.


ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం ఇరు పక్షాల వాదనలు విని తిరుపతికి అనుకూలంగా తీర్పు వెలువరించింది. పరస్పర అంగీకారంతో ఇద్దరు మేజర్లు శారీరక బంధం పెట్టుకుంటే దానిని నేరంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. ప్రతి ప్రేమ బంధం పెళ్లి వరకు వెళ్లకపోవచ్చని కోర్టు అభిప్రాయపడింది. ఒకే ఒక్క కారణంతో వ్యక్తి ప్రవర్తన, వ్యక్తిత్వంపై నిర్ణయానికి రావడం సరికాదని పేర్కొంది. నైతికత, చట్టం వేర్వేరని.. ఉద్యోగ అర్హతలను వ్యక్తిగత ఇష్టాయిష్టాలు శాసించలేవని ధర్మాసనం వెల్లడించింది. "ప్రతి బంధం పెళ్లి వరకు వెళ్లదు.. అందువల్ల ఒకరు మరొకర్ని మోసం చేశారని నమ్మడానికి అది ఆధారం కాదు" అని పేర్కొంది.

గాజుల తిరుపతికి అనుకూలంగా తీర్పు చెప్పిన ధర్మాసనం.. తక్షణమే అతడికి పోస్టింగ్ ఇవ్వాలని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఆదేశించింది. అలాగే, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకూడదని బోర్డును సుప్రీంకోర్టు హెచ్చరించింది. ఈ తీర్పుతో క్యారెక్టర్ వెరిఫికేషన్ నిబంధనలపై సరికొత్త చర్చ మొదలైంది.

# పీఆర్ఎస్ వ్యవస్థలో భారీ మార్పులు

- 40 ఏండ్ల నాటి పాత రిజర్వేషన్ సిస్టంకు కొత్త సొబగులు
- ఆగస్టు నుంచి అమలులోకి వచ్చే అవకాశం

పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ : రైల్వే మంత్రిత్వ శాఖ పాసింజర్ రిజర్వేషన్ వ్యవస్థలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. 40 ఏళ్ల నాటి పాత రిజర్వేషన్ వ్యవస్థను సమూలంగా మార్చబోతోంది. కొత్త సిస్టమ్ ఆగస్టు నుంచి అమలులోకి వచ్చే అవకాశం ఉంది. 1986 నుంచి సేవలందిస్తున్న ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ (పీఆర్ఎస్) స్థానంలో ఇప్పుడు అత్యాధునిక వెర్షన్ అందుబాటులోకి రాబోతోంది. టికెట్ బుకింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంతో పాటు, మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడమే ఈ మార్పు లక్ష్యం. దీనిపై రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్ భవన్‌లో ఈ ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహించారు కూడా. ఈ మార్పుల వల్ల ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిజానికి 1986లో ప్రారంభమైన పాత వ్యవస్థ కాలక్రమేణా కొన్ని చిన్నపాటి మార్పులకు లోనైనా, దాని ప్రాథమిక నిర్మాణం చాలా కాలంగా అలాగే ఉంది. గత నాలుగు దశాబ్దాల్లో ప్రయాణికుల సంఖ్య భారీగా పెరగడం, ఆన్‌లైన్ బుకింగ్స్ విపరీతంగా పెరగడంతో ఆధునీకీకరించడం అనివార్యమైంది. ప్రస్తుత పరిస్థితుల్లో దాదాపు 88 శాతం టికెట్లు ఆన్‌లైన్ ద్వారానే బుక్ అవుతున్నాయి. నూతనంగా అందుబాటులోకి రానున్న రిజర్వేషన్ సిస్టమ్, అత్యాధునిక సాంకేతికతపై ఆధారపడి పనిచేస్తుంది. ఇది పాత వ్యవస్థ కంటే మెరుగైన సామర్థ్యం దీని సొంతం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ను వినియోగించనుంది రైల్వేశాఖ. దీనివల్ల సర్వర్‌పై ఒత్తిడి గణనీయంగా తగ్గి, వెబ్‌సైట్ లేదా యాప్‌లో బుకింగ్‌లు వేగంగా పూర్తవుతాయి. పండుగ రోజుల్లో లేదా తత్కాల్ టికెట్ బుకింగ్ సమయంలో సర్వర్లు మొరాయించడం, సాంకేతిక ఆటంకాలు ఎదురుకావడం వంటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రైల్వే శాఖ చెబుతోంది.



# యువతకు సకాలంలో పెళ్లిళ్లు జరిపించాలి

- పెద్దలు రాబోవు తరాలకు ఆదర్శవంతంగా ఉండాలి
- విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వివాహ పరిచయ వేదిక

పీపుల్స్‌డైరీ-వరంగల్ : యుక్త వయసులో ఉన్న యువతకు సకాలంలో పెళ్లిళ్లు చేసి రాబోవు తరాలకు ఆదర్శవంతంగా ఉండాలని విశ్వకర్మ ఫౌండేషన్ ఉచిత వివాహ పరిచయ వేదిక ఉమ్మడి జిల్లా అద్యక్షులు రుద్రోజు సుగ్రీవా చారి, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ అద్యక్షులు మారెడోజు సదానంద చారిలు పేర్కొన్నారు. విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వివాహ పరిచయ వేదిక కార్యక్రమం నగరంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో జరిగింది. కార్యక్రమంలో విశ్వకర్మ ఫౌండేషన్ ఉచిత వివాహ పరిచయ వేదిక కోశాధికారి కడార్ల పరమేశ్వర చారి, కార్యవర్గ సభ్యులు మహేశ్వరం కన్యయ్య, కడార్ల నాగేశ్వర్ రావు, సిద్దోజు వీరాచారితో పాటు వివిధ ప్రాంతాల నుండి వివాహ పరిచయ వేదికలో పాల్గొన డానికి తరలి వచ్చిన 200 మంది వధూ వరులు వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన కార్యక్రమంలో రుద్రోజూ సుగ్రీవా చారి, మారడోజ సదానంద చారి లు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మ ణ సామాజిక వర్గానికి చెందిన యువత వివాహాల కొరకు విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వివాహ పరిచయ వేదికను నిర్వ హిస్తున్నామని తెలిపారు. యుక్త వయసులో ఉన్న యువకులకు 25 సంవత్సరాల లోపు వివాహాలు చేయడానికి ముందుకు రావాలని కోరారు. అందుకు అనుగుణంగా విశ్వకర్మ ఫౌండేషన్ ఉచిత వివాహ పరిచయ వేదిక కృషి చేస్తుందన్నారు. విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న వివాహ పరిచయ వేదికలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి కాక ఇతర జిల్లాల నుండి కూడా విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వధూవరుల తల్లి దండ్రులు వస్తుండడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కాబోయే వధూవరులు వారి తల్లిదండ్రులు ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు. కార్యక్ర మంలో పాల్గొన్న వారందరికీ విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత భోజనాలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.




# అనుమతులు లేని పాఠశాలలు

## తల్లిదండ్రుల అప్రమత్తతే పిల్లల భవిష్యత్తుకు భద్రత

పీపుల్స్‌డైరీ-మేడ్చల్

ప్రస్తుత కాలంలో విద్యా రంగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో, అనేక ప్రైవేట్ పాఠశాలలు ఏర్పడుతున్నాయి. అయితే ఈ పెరుగుదలతో పాటు కొన్ని అనుమతులు లేని విద్యాసంస్థలు కూడా కార్యకలాపాలు నిర్వహించడం ఆందోళన కలిగించే అంశంగా మారింది. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ పరిసర ప్రాంతాల్లో తల్లిదండ్రుల అవగాహన లోపాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని పాఠశాలలు అడ్మిషన్లు తీసుకుంటున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి.

### అనుమతులు ఎందుకు ముఖ్యం

ఏ విద్యాసంస్థ అయినా ప్రభుత్వానికి చెందిన సంబంధిత శాఖల నుంచి అనుమతులు పొందినప్పుడే అది చట్టబద్ధంగా పనిచేయగలదు. ఈ అనుమతులు పాఠశాల మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల అర్హతలు, విద్యా ప్రమాణాలు వంటి అంశాలను పరిశీలించిన తర్వాతే జారీ అవుతాయి. అనుమతులు లేని పాఠశాలలో చదివితే, పిల్లల విద్యాభవిష్యత్తు అనిశ్చితిలో పడే ప్రమాదం ఉంది.

### తల్లిదండ్రులు ఎదుర్కొనే మోసపూరిత పద్ధతులు

కొన్ని పాఠశాలలు పెద్ద బిల్డింగులు, ఆకర్షణీయ ప్రకటనలు, సీబీఎస్‌ఈ, ఇంటర్నేషనల్ స్కూల్" వంటి పేర్లతో తల్లిదండ్రులను ఆకర్షిస్తుంటాయి. కానీ వాస్తవానికి అవి గుర్తింపు పొందని సంస్థలుగా ఉండే అవకాశముంది. ఈ నేపథ్యంలో అధిక ఫీజులు వసూలు చేయడం కూడా జరుగుతోంది.

### ఉపాధ్యాయుల నాణ్యత కీలక అంశం

పిల్లల విద్యలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత ముఖ్యమైనది. అర్హతలు లేని లేదా అనుభవం తక్కువగా ఉన్న టీచర్లు బోధిస్తే, పిల్లలలో బేసిక్ కాన్సెప్ట్ బలహీనంగా మారే ప్రమాదం ఉంది. కాబట్టి, స్కూల్ ఎంపికలో టీచర్ల నైపుణ్యాన్ని కూడా పరిశీలించడం అవసరం.

### సమగ్ర అభివృద్ధి నేటి విద్య లక్ష్యం

విద్య అనేది కేవలం మార్కులకు మాత్రమే పరిమితం కాదు. పిల్లల వ్యక్తిత్వ వికాసం, సృజనాత్మకత, క్రీడా సామర్థ్యం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు అన్నీ సమానంగా ముఖ్యం. అందువల్ల, అకాడమిక్‌తో పాటు సహపాఠ్య కార్యక్రమాలు నిర్వహించే పాఠశాలలను ఎంచుకోవడం మంచిది.

### తల్లిదండ్రుల అవగాహన అత్యంత అవసరం

పిల్లల భవిష్యత్తు విషయంలో తల్లిదండ్రులే మొదటి బాధ్యత వహించాలి. అడ్మిషన్ ముందు ఈ విషయాలు తప్పనిసరిగా చెక్ చేయాలి పాఠశాలకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా? అది ఏ బోర్డుకు అనుబంధమైందో అధికారికంగా నిర్ధారించుకోవడం

### ఉపాధ్యాయుల అర్హతలు, అనుభవం స్కూల్ మౌలిక సదుపాయాలు, భద్రత సహపాఠ్య కార్యకలాపాల ప్రాధాన్యం

"నేటి పిల్లలే రేపటి పౌరులు" అనే సత్యాన్ని దృష్టిలో ఉంచుకుని, వారి విద్యపై తీసుకునే ప్రతి నిర్ణయం జాగ్రత్తగా ఉండాలి. అనుమతులు లేని పాఠశాలల మోసాలకు గురికాకుండా, పూర్తి సమాచారం సేకరించి సరైన పాఠశాలను ఎంపిక చేయడం ద్వారా మాత్రమే పిల్లల భవిష్యత్తును సురక్షితంగా నిర్మించవచ్చు. అప్రమత్తతతో తీసుకున్న నిర్ణయం -- పిల్లల జీవితాన్ని మార్చగలదు.

# భారత నగరాలకు సవాల్

(మొదటి పేజీ తరువాయి)

అంచనాల ప్రకారం, జూన్ నుండి ఆగస్టు మధ్య కాలంలో ఈ ఉష్ణోగ్రత ఏకంగా 1.8 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకునే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భారత వాతావరణ శాఖ మరియు అంతర్జాతీయ సంస్థల విశ్లేషణల ప్రకారం, ఈ ఏడాది దేశంలో రుతుపవనాల ద్వారా కురిసే సాధారణ వర్షపాతం గణనీయంగా తగ్గుతుంది. రాబోయే మూడునెలలు ఈ నగరాల్లో వర్షాలు కరువు కేవలం 90 శాతానికే పరిమితం కానుంది. దీనివల్ల దేశంలో తీవ్రమైన కరవు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. ముఖ్యంగా తెలంగాణ రాజధాని హైదరాబాద్‌తో పాటు దేశ రాజధాని ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి జనసాంద్రత కలిగిన నగరాల్లో రాబోయే మూడు నెలలు వర్షాలు ముఖం చాటేయనున్నాయి. కేవలం ఈశాన్య భారత రాష్ట్రాలు మాత్రమే ఈ ప్రతికూల ప్రభావం నుండి కొంతవరకు ఉపశమనం పొందగలవని అంచనా వేస్తున్నారు.

కేవలం భారతదేశమే కాకుండా ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్‌బోర్న్, బ్రెజిల్‌లోని కొన్ని నగరాలు కూడా తీవ్ర వర్షపాత లేమితో ఇబ్బంది పడనున్నాయి. ఎల్ నినో అంటే వర్షాలు పూర్తిగా ఆగిపోవడం కాదు, వర్షాలు కురిసే సంప్రదాయ ప్రాంతాలు మారిపోవడం. భూగోళంపై ఒకవైపు చుక్క నీరు లేక ప్రజలు అల్లాడుతుంటే, సాధారణంగా పొడిగా ఉండే ఈక్వెడార్ తీర ప్రాంతాలు, అలాగే దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్ వంటి నగరాలు శీతాకాలంలో ఊహించని రీతిలో రికార్డు స్థాయి కుండపోత వర్షాలతో జలమయం కానున్నాయి.

# 'రబీ'లో చారిత్రాత్మక మైలురాయి

(మొదటి పేజీ తరువాయి)

విస్తీర్ణంలో సగానికి పైగా వాటా కేవలం తెలంగాణదే కావడం విశేషం. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడులో 30.76 లక్షల ఎకరాలు, ఆంధ్రప్రదేశ్‌లో 17.29 లక్షల ఎకరాల్లో మాత్రమే వరి సాగైంది. ఇక వానాకాలం, యాసంగి రెండు సీజన్లను కలిపి చూస్తే.. అత్యధిక సాగు విస్తీర్ణంలో ఉత్తరప్రదేశ్ దేశంలోనే తొలి స్థానంలో ఉండగా.. తెలంగాణ రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది. వరి సాగులోనే కాకుండా ధాన్యం కొనుగోళ్లలోనూ తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. శనివారం నాటికి రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు 72.30 లక్షల టన్నులకు చేరాయి. కొనుగోళ్లు మరో వారం పాటు సాగనుండటంతో ఈ సంఖ్య సులభంగా 75 లక్షల టన్నుల మార్కును దాటుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా.. మన పొరుగున ఉన్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మొత్తం కొనుగోళ్లు కలిపినా 40 లక్షల టన్నుల లోపే ఉండటం గమనార్హం.

తెలంగాణలో ఈ స్థాయి దిగుబడి రావడానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలే ప్రధాన కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రాజెక్టుల ద్వారా నిరంతర నీటి లభ్యత, వ్యవసాయ రంగానికి అందిస్తున్న ఉచిత విద్యుత్, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతుభరోసా పథకం, సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 అదనపు బోనస్ అందించటం, పకడ్బందీగా ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ కారణంగా సాగు విస్తీర్ణం పెరిగిందని అంటున్నారు. గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది వానాకాలంలో 69.90 లక్షల ఎకరాలు, యాసంగిలో 59.90 లక్షల ఎకరాలు కలిపి మొత్తం 129.80 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. ఈ రెండు సీజన్ల ద్వారా రాష్ట్రంలో సుమారు 282 లక్షల టన్నుల భారీ ధాన్యం దిగుబడి వచ్చినట్లు పౌరసరఫరాల సంస్థ వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వ అనుకూల విధానాల వల్లే తెలంగాణ దేశానికే అన్నపూర్ణగా మారిందని నిపుణులు కొనియాడుతున్నారు.

# ఒక్కసారిగా మారిన వాతావరణం

(మొదటి పేజీ తరువాయి)

అత్యంత వేగంగా, బలంగా ఉండటంతో రాబోయే రెండు మూడు రోజుల్లో మధ్య అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలతో పాటు.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులోని మిగిలిన అన్ని ప్రాంతాలకు ఇవి పూర్తిగా విస్తరించనున్నాయి. అలాగే ఛత్తీస్‌గఢ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కింలలోని కొన్ని ప్రాంతాల్లోకి రుతుపవనాలు ప్రవేశించడానికి వాతావరణ పరిస్థితులు పూర్తిగా అనుకూలంగా మారాయి.

వాతావరణంలో ద్రోణి.. 1.5 కి.మీ. ఎత్తులో ఉపరితల ఆవర్తనం! ప్రస్తుతం రుతుపవనాల విస్తరణకు తోడుగా వాతావరణంలో మరో కీలక మార్పు చోటుచేసుకుంది. తూర్పు ఉత్తర ప్రదేశ్, దాని పొరుగు ప్రాంతాల నుంచి ఉత్తర కోస్తాంధ్ర, యానాం మీదుగా.. ఈశాన్య మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా ఒక బలమైన ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ప్రభావంతో ఏర్పడిన ద్రోణి సగటు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోంది. దీనికి తోడు, భారత భూభాగంలో సుమారుగా 15ఢీ ఉత్తర అక్షాంశం వెంబడి ఉన్న గాలుల కోత ప్రస్తుతం సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ. నుంచి 4.5 కి.మీ. ఎత్తులో కేంద్రీకృతమై ఉంది. ఈ ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావం వల్ల రాబోయే 48 నుంచి 72 గంటల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు మరియు బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎండ తీవ్రతకు అల్లాడిపోతున్న సామాన్య ప్రజలకు ఈ రుతుపవనాల రాక పెద్ద ఊరట.

# రవి కుటుంబానికి మిత్ర పరపతి సంఘం ఆర్థిక చేయూత




వరంగల్, జూన్ 8 (పీపుల్స్‌డైరీ) : వరంగల్ నగర 42వ డివిజన్లోని స్థానిక రంగశాయిపేటలో గల మిత్ర పరపతి సంఘం సభ్యుడైన గుండు రవి అకాల మరణం చెందడంతో సంఘ కమిటీ సభ్యులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రవి కుటుంబానికి మిత్ర పరపతి సంఘం కమీటీ అధ్యక్షులు చిగిరి కుమారస్వామి, కార్యదర్శి ఎలుగు సాంబేశం, కార్యవర్గ సభ్యులు శంకేసి వెంకటేశ్వర్లు, బక్కి నాగేందర్ (వేణు), దామర కొండ నిరంజన్, మండల నరసింహారావములు, మిగతా కార్యవర్గ సభ్యులు మిత్ర పరపతి సంఘం తరపున రూ.50 వేల నగదు మరణ భృతి కింద వారి కుటుంబ సభ్యులకు అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం సార్‌కు జన్మదిన శుభాకాంక్షలు

## మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్

పీపుల్స్‌డైరీ-హనుమకొండ : కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వల్లూరి రామచంద్రం సార్ జన్మదినం సందర్భంగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఆయురారోగ్యాలతో ఉండి మున్ముందు కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దాలని యూనివర్సిటీ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా చొరవ చూపాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ సీనియర్ నాయకులు మంద భాస్కర్ మాదిగ, కె యూ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ, పరిశోధక విద్యార్థులు మాదాసి రమేష్, డా. గుండేటి సుమన్, డా.మహమ్మద్ పాషా, స్కాలర్ అభిరామ్, రమేష్ మణింధర్ వెంకటేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు



పీపుల్స్ డైరీ
కరీంనగర్
మంగళవారం, 9 జూన్ 2026
సంపుటి : 18, సంచిక : 97


# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీపై చర్యలు తీసుకోవాలి

- విద్యాశాఖ అధికారిని కలిసిన ఫోరం ఫర్ ఆర్‌టీఐ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్



**మేడ్చల్ జూన్ 08 (పీపుల్స్ డైరీ) :** ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లు, నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలు మరియు విద్యార్థుల హక్కుల ఉల్లంఘనలను అరికట్టాలని కోరుతూ ఫోరం ఫర్ ఆర్‌టీఐ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, జిల్లాలోని అనేక ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. అలాగే నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, షూలు, బ్యాగులు, టైలు వంటి వస్తువులను విద్యార్థులకు తప్పనిసరిగా కొనుగోలు చేయిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందన్నారు. అదేవిధంగా పార్కింగ్ సౌకర్యం, ఆటస్థలం, తగిన వెలుతురు, భద్రతా ప్రమాణాలు లేని పాఠశాలలను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల భద్రతకు విఘాతం కలిగించే విధంగా నడుస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైట్ టు ఎడ్యుకేషన్ (ఆర్‌టీఈ) చట్టం-2009 ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలను కల్పించాల్సిన బాధ్యత ప్రైవేట్ పాఠశాలలపై ఉందని, ఆ నిబంధనలను అమలు చేయని పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారిని కోరారు. విద్య ప్రతి చిన్నారి హక్కు అని, ప్రభుత్వ నిబంధనలను అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు తప్పనిసరిగా అమలు చేసేలా అధికారులు పర్యవేక్షణ పెంచాలని సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ ఆర్‌టీఐ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రమేష్ గుప్తా తాళ్లపల్లి, విజయలక్ష్మి, ఎం. లావణ్య, నర్సింహులు పటేల్, దండు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

- ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడీని అరికట్టాలి
- బత్తుల రాజు -ఏబీవీపీ హుస్నాబాద్ నగర శాఖ కార్యదర్శి



**హుస్నాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 8:** హుస్నాబాద్ మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను వెంటనే మెరుగుపరచాలని, అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ హుస్నాబాద్ నగర కార్యదర్శి బత్తుల రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు హుస్నాబాద్ మండల వనరుల కేంద్రం (ఎం ఆర్ సి) లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బత్తుల రాజు మాట్లాడుతూ జూన్ 15 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని కోరారు. పాఠశాలల్లో మరుగుదొడ్లను శుభ్రపరచడంతో పాటు అవసరమైన చోట కొత్త మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని, తరగతి గదుల్లో విద్యార్థులకు సరిపడా బల్లలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా హుస్నాబాద్ పట్టణంలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా పుస్తకాలు విక్రయించడం, అధిక ఫీజులు వసూలు చేయడం ద్వారా తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నా యని ఆరోపించారు. వి ద్యాసం స్థలను వ్యాపార కేంద్రాలుగా మార్చి విద్యను వ్యాపారంగా నిర్వహించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. అనేక ప్రైవేట్ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు, ఆట స్థలాలు, పార్కింగ్ సదుపాయాలు లేకపోయినా యథేచ్ఛగా నిర్వహిస్తున్నారని, ఇటువంటి పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం, తల్లిదండ్రుల ప్రయోజనాల దృష్ట్యా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఏబీవీపీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ హుస్నాబాద్ నగర ఉపాధ్యక్షులు సంతోష్, అంజి, నగర సంయుక్త కార్యదర్శులు రంజిత్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల కుదింపుపై ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

- డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి.




**జమ్మికుంట. జూన్ 08పీపుల్స్ డైరీ :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను 27 వేల నుంచి 4 వేలకు కుదిస్తామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను వెనక్కి తీసుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్ ) కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి, ప్రధాన కార్యదర్శి చకినాల రామ్‌మోహన్‌లు డిమాండ్ చేశారు. తాము అధికారంలోకొస్తే ఒక్క పాఠశాలను కూడా మూసివేయనని, బడ్జెట్ లో విద్యారంగాని 15% నిధులు కేటాయిస్తామనీ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ప్రైవేటు విద్యారంగాన్ని, ఫీజులను నియంత్రిస్తామని, ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరిస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో స్పష్టంగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు ఈ తిరోగమన విధానాన్ని ప్రకటించడం సరికాదన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడానికి గల కారణాలను సమగ్రంగా అధ్యయనం చేయకుండా, ఇలా పాఠశాలలను మూసి వేసుకుంటూ వెళ్తే త్వరలో ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా కనుమరుగై, విద్యారంగ ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ పెరిగిపోయే ప్రమాదం ఉందన్నారు. దీని ద్వారా పేద విద్యార్థులకు విద్య అంద కుండా పోయే అవకాశం ఉందన్నారు. ఈ చర్య ద్వారా సామాజిక, ఆర్థిక సమానతలు మరింత పెరిగిపోతాయి అన్నారు. ఈ కుదింపు ప్రక్రియ అంతా ప్రపంచ బ్యాంకు విధానాలకు అనుగుణంగా చేపట్టే విధానాలే అన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖ మంత్రిగా ఉండి ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా బడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి, విద్యారంగ సమస్యలు పరిష్కరించి, ప్రతి ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టి, సరైన పర్యవేక్షణ, సరైన మౌలిక వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని సోమయ్య, లింగారెడ్డిలు కోరారు. లేనిచో పాఠశాలల రేషనలైజేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల కుదింపుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఆవాల నరహరి, జిల్లా అధ్యక్షులు. చకినాల రామ్‌మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో భూపాలపల్లి పట్టణం అభివృద్ధి సున్నా

- జిల్లా ఆసుపత్రి వ్యవస్థ అంతా "హస్త" వ్యస్తం
- సింగరేణి వారసత్వ ఉద్యోగాలు అటకేక్కాయి..
- రేవంత్ రెడ్డి హైడ్రాకీ హిట్లర్ ఆదర్శం అనడానికి సిగ్గు చేటు..
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి..




మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ..

**భూపాలపల్లి జూన్ 08 పీపుల్స్ డైరీ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న భూపాలపల్లి జిల్లా అభివృద్ధి కి నోచుకోలేదని జిల్లా ఆసుపత్రి వేవస్థ అస్తావేస్థంగా మారిందని ఇప్పటి వరకు సింగరేణి నియామకలు లేకపోవడం సిగ్గు చెటని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు గడిచింది. రెండున్నర సంవత్సరాలుగా గెలిచిన నాయకులు జిల్లా అభివృద్ధిని మర్చిపోయారు. గెలిచి న ఎమ్మెల్యే, ఈ జిల్లా నుండి రాష్ట్రాన్నికి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి వారి వ్యక్తిగత అభివృద్ధి తప్ప ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారు. గతంలో నేను ఎమ్మెల్యే గా ఉన్నపుడు చేపట్టిన అభివృద్ధి పనులు ఇప్పటికి ప్రారంభం కాలేదు. భూపాలపల్లి జిల్లా అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయింది. అంబేద్కర్ సెంటర్ నుండి 2 ఇంక్లైన్ వరకు మరియు అంబేద్కర్ సెంటర్ నుండి కృష్ణాకాలని వరకు మంజూరు చేసిన నిధులను అప్పలంగా ఆయన సొంత ఊరికి పట్టుకెళ్లారు. ఇప్పటి వరకు కొత్త నిధులు రాలేదు. సింగరేణి డిస్మిస్ కార్మికులను విధులోకి తీసుకో కుండా వాళ్ళ జీవితాలతో ఆటలు ఆడుతున్నారు. ఎంక్వయిరీ పేరుతో వారి భయభ్రాంతులకు గురిచేస్తు న్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి నిసిగ్గుగా హైడ్రాకు ఆదర్శం హిట్లర్ అనిచెప్పడం దుర్మార్గం. హైడ్రా పేరుతో కూల్చివేతలు మొదలుపెట్టి పేద ప్రజలను నడి రోడ్డుపై పడేలా చేసిన రేవంత్ రెడ్డికి వాళ్ళ ఊసురు తగులుతుంది అని హెచ్చరించారు. అదే విధంగా భూపాలపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయం పై కాంగ్రెస్ నాయకుల రాజకీయం ఏంది అని ప్రశ్నించారు. హైకోర్టు క్లియర్ ఆర్డర్ ఉన్నప్పటికీ ఆలయ నిర్మాణ పనులు అడ్డుకోవడం నిజంగా సిగ్గుమాలిన పని అని అన్నారు. అధికారుల స్థానిక ప్రజాప్రతినిది నిర్వహణ లోపం వల్ల జిల్లా ఆసుపత్రి వ్యవస్థ అంతా హస్తవ్యస్తంగా మారిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# కాళేశ్వరం అటవీ ప్రాంతంలో గుప్తనిధుల అన్వేషణ- ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

**భూపాలపల్లి జూన్ 08 పీపుల్స్ డైరీ :** కాళేశ్వరం అటవీ ప్రాంతంలో గుప్తా నిధులకోసం అన్వేషణ చేస్తున్న ఇద్దరు వెక్తులను అరెస్ట్ చేసినట్టు భూపాలపల్లి సీసీఎస్ ఎస్సై రమేష్ తెలిపారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఆదేశాల మేరకు సీసీఎస్ సీఐ రమేష్, వారి సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో కాళేశ్వరం అటవీ ప్రాంతంలో గుప్తనిధుల కోసం అన్వేషణ జరుపుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నామని. ఇద్దరు వెక్తులు అదిలాబాద్ జిల్లా టీచర్స్ కాలానికి చెందిన ఇంజారాపు వెంకటరమణ, హనుమకొండ జిల్లా సుధానగర్ కు చెందిన వలబోజు శ్రీనివాస్ లు గా గుర్తించమన్నారు. వారిని విచారణ అడుగగా గత ఆరు నెలలుగా కాళేశ్వరం పరిసర ప్రాంతాల్లో గుప్తనిధుల కోసం అన్వేషిస్తున్నట్లు ఒప్పుకున్నరాని తెలిపారు. వారి వద్ద నుంచి గుప్తనిధుల అన్వేషణకు ఉపయోగిస్తున్న ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నామనీ సీసీ ఎస్ ఎస్సై రమేష్ తెలిపారు. అరెస్టు చేసిన వ్యక్తులను స్వాధీనం చేసుకున్న వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు సీసీఎస్ సీఐ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతు. గుప్తనిధుల పేరుతో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో పలువురి చేరిక



**ఏటూరు నాగారం జూన్ 7 (పీపుల్స్ డైరీ) :** ఏటూరు నాగారం మండలం రొయ్యూరు గ్రామ సర్పంచ్ కావిరి అర్జున్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అల్లంల రమేష్ యాదవ్, ఆకుదారి గంగాధర్ నేత, రెడ్డి మహేష్, ఆకుదారి సూర్యనారాయణ, మంగపేట మండలానికి చెందిన డాక్టర్ దుర్గం నరేంద్రబాబు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల ఆదరణ పొందుతోందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# నేషనల్ మీన్స్- కమ్- మెరిట్ కు ఎంపికైన చిన్నకోడెపాక విద్యార్థులు





**రేగొండ ( గోరికొత్తపల్లి ) జూన్ 07 పీపుల్స్ డైరీ :** సర్కారు బడుల్లో చదివే పేదింటి పిల్లలకు కేంద్ర ప్రభుత్వం స్కాలర్షిప్ అందిస్తుంది ప్రభుత్వ అనుబంధ పాఠశాలల్లో స్థానిక సంస్థల పాఠశాలలో 2025 2026 విద్యా సంవత్సరం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఏటా మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ అందిస్తున్నది. అందులో భాగంగా ఈ విద్యా సంవత్సరానికి కూడా విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేయగా ఎనిమిదవ తరగతి చదువుతూ ఉన్న విద్యార్థులు ఈ స్కాలర్షిప్ కు దరఖాస్తు చేసుకోగా గోరి కొత్తపల్లి మండలం చిన్నకోడపాక గ్రామానికి చెందిన గజ్జెల రిషి, కొండపాక వైష్ణవి, ఇద్దరు విద్యార్థులు స్కాలర్షిప్ కు ఎంపికయ్యారు చిన్నకోడపాక ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి పూర్తి చేసుకుని 2026 9వ తరగతి చదవడానికి సిద్ధం కాగా స్కాలర్షిప్ విషయం తెలుసుకొని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు సరైన విద్యాబోధన చేసి స్కాలర్షిప్ పరీక్షకు పంపించగా గ్రామానికి చెందిన విద్యార్థులు రిషి, వైష్ణవి ఇద్దరు జిల్లాలో ఫస్ట్ ర్యాంకు సాధించి మెయిన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ ఎంపికయ్యారు. విద్యార్థులు స్కాలర్షిప్ కి ఎంపిక కావడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామ సర్పంచ్ విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతగానో అభినందిస్తున్నారు.

# పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా వనమహోత్సవ కార్యక్రమం

**మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యం : చైర్‌పర్సన్ సుహాసిని**



**హుజురాబాద్, జూన్ 8: (పీపుల్స్ డైరీ) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పర్యావరణ వారోత్సవాల సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని అటవీ శాఖ కార్యాలయం వద్ద నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని ఆమె పిలుపునిచ్చారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ రేంజ్ అధికారి (ఎఫ్ఆర్ఓ) లత, మున్సిపల్ కమిషనర్ బి. కిషన్, వైస్ చైర్‌పర్సన్ గూడూరి అంజలి, 11వ వార్డు కౌన్సిలర్ భాస్కర్, అటవీ శాఖ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డు సభలు


**పలు వార్డుల్లో ప్రజల సమస్యలను తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్**




**హుజురాబాద్:జూన్ 8 (పీపుల్స్ డైరీ) :** హుజురాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని మనోజ్ రావు పలు వార్డుల్లో నిర్వహించిన వార్డు సభలకు హాజరయ్యారు. 3, 4, 5, 6, 19, 20, 27వ వార్డుల్లో నిర్వహించిన సభల్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వార్డులకు సంబంధించిన సమస్యలను సంబంధిత వార్డు అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. పారిశుధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ తదితర సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. కిషన్, కౌన్సిలర్లు, వార్డు అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మార్కెట్ మార్పుపై వినతిపత్రం

**ప్రజల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన చైర్‌పర్సన్**



**హుజురాబాద్, జూన్ 8: (పీపుల్స్ డైరీ) :** ప్రజాపాలన ప్రగతి పథం కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ పట్టణంలోని 27వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో మార్కెట్‌ను పాత స్థలానికి మార్చాలని స్థాక ప్రజలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో ప్రజలు సంతకాలు చేసిన వినతిపత్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసినికి సభలో అందజేశారు. మార్కెట్‌ను తిరిగి తమ వార్డులోని పాత స్థలంలోనే ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రజల వినతిని స్వీకరించిన చైర్‌పర్సన్ ఈ అంశంపై సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ భారతి బాలాజీ, వార్డు ఆఫీసర్ ఖలీల్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ



**శంకరపట్నం జూన్ :08 పీపుల్స్ డైరీ:** మండలం లోని కన్నాపూర్ గ్రామంలో సోమవారం రోజున గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగి పిన్ రెడ్డి రాంరెడ్డి పుట్టినరోజు సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది రాంరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూనె రమ-శ్రీనివాస్, ఉప సర్పంచ్ నూనె అశోక్, సొసైటీ డైరెక్టర్ కాటం బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ తాటికొండ సదానంద చారి, మాజీ ఎంపిటిసి మోతే భాగ్యలక్ష్మి, వార్డు సభ్యులు రెడ్డి మౌనిక, ఆడితం ఐలయ్య, మేడుదుల రాజు, పిన్ రెడ్డి సంపత్ రెడ్డి ( పెండ్యాల సంపత్ రెడ్డి) , మహేష్, ఆడితం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ "దోస్త్" చివరి దశ రి జిస్ట్రేషన్లకు చివరి తేదీ ఈ నెల 15



**మెట్ పల్లి జూన్ 8: (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చే రడానికి "దోస్త్" ద్వారా మూ డవ మరియు చివరి దశలో అడ్మిషన్ లకు సంబంధించి న రిజిస్ట్రేషన్ చేసుకోవడా నికి ఈ నెల 15వ తేదీ చివరి తేదీ అని జగిత్యాల జిల్లా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ క ళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య అన్నారు.మెట్ ప ల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రి న్సిపాల్ ఛాంబర్ లో సోమ వారం రోజున ఆయన విలేక రులతో మాట్లాడుతూ, మె ట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో రిజిస్ట్రేషన్లు చేసుకో వడానికి రిజిస్ట్రేషన్ ఫీజు 425 రూపాయలు చెల్లించ వలసి ఉంటుందని, బీ.ఏ మరియు బీకాం (కంప్యూట ర్స్ కోర్సు)లలో చేరడానికి ఈనెల 15వ తేదీ చివరి తే దీ అని, కానీ వెబ్ ఆప్షన్ ల కు మాత్రం 16 వ తేదీ చివరి తేదీ అని అన్నారు. ఇంటర్మీ డియట్,ఒకేషనల్ , ఓపెన్ ఇంటర్ వంటి కోర్సులు ఉ త్తీర్ణులైన విద్యార్థులు వెంట నే మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ క ళాశాలలోనే చేరాలని ఆయ న పిలుపునిచ్చారు. ఈ సం వత్సరము ఉపకార వేతనా లు మాత్రం విద్యార్థుల బ్యాంకు ఖాతాలలోనే జమ ఆవుతాయని, అర్హులైన వి ద్యార్థులందరికీ ఉపకార వే తనాలు మంజూరవుతా యని ఆయన స్పష్టంగా ప్రక టించారు."దోస్త్" మూడవ దశలోనే విద్యార్థులు విధిగా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ క ళాశాలనే ఎంపిక చేసుకోవా లని కళాశాల ప్రిన్సిపాల్ డా క్టర్ కే.వేంకయ్య సూచించా రు. ఈ సమావేశంలో కళా శాల అకాడమిక్ కో-ఆర్డినే టర్ , బిల్ల రాజేందర్, "దోస్త్" కో-ఆర్డినేటర్ ఏ.మనోజ్ కు మార్, బోధన మరియు బో ధనేతర సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.


# లోక్ అదాలత్ విజయవంతం చేద్దాం

**జూనియర్ సివిల్ జడ్జి వి. మాధవి**



**మెట్ పల్లి జూన్ 8: (పీపుల్స్ డైరీ) :** ఈ నెల 20 న జరిగే జాతీ య లోక్ అదాలత్ కార్యక్ర మాన్ని విజయవంతం చే ద్దాం అని మెట్ పల్లి జూని యర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి అన్నారు. మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యం లో సోమవారం ఏర్పాటు చే సిన ప్రో లోక్ అదాలత్ కా ర్యక్రమంలో ఆమె పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కక్షిదారులు పరస్పరం రాజీ పడటంలో న్యాయవాదులు మరియు పోలీసులు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. మీడియాష న్ కో ఆర్డినేటర్లు కూడా కాక్షి దారులని కౌన్సిలింగ్ ద్వా రా రాజీ పడేట్టు కృషి చే యాలని పేర్కొన్నారు. శ్రీరా మ్ చిట్స్ మరియు కెనరా బ్యాంకు మేనేజర్లు కూడా వారి ఖాతాదారులపై కే సులు విరమించుకోవడానికి చర్చల ద్వారా ప్రయత్నిం చాలని కోరారు.ఈ సమావే శం లో సెకండ్ క్లాస్ మెజిస్ట్రే ట్ దయ్యా రాజారాం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి, ప్రధాన కా ర్యదర్శి నల్ల రాజేందర్, సీఐ సురేష్, ఎస్సైలు కిరణ్ కు మార్, నవీన్, అశోక్, మీడి యాషన్ కో ఆర్డినేటర్లు ఒజ్జె ల శ్రీనివాస్, తునికి వేణు గో పాల్, బక్కూరి రమేష్, ప సునూరి శ్రీనివాస్, న్యాయ వాదులు మగ్గిడి వెంకట న ర్సయ్య, పోలకొండ దయాక ర్ వర్మ జేడి సుధాకర్, తెడ్డు ఆనంద్, మగ్గిడి నర్సయ్య, గురిజెల గోపి, రాజశేఖర్, కో ల అశోక్, తుల రాజేందర్ ఉన్నారు.

# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం -ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**భూపాలపల్లి జూన్ 08 పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 15 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యల ను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబ oధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భ యంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబ ద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుం దని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలి పారు.ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరి స్తున్నామని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

# మృగశిర కార్తె ప్రారంభం-వర్షాకాలానికి శుభసూచకంగా తొలకరి చినుకులు



**హుజురాబాద్ జూన్ 8 (పీపుల్స్ డైరీ) :** వేసవి తాపానికి ముగింపు పలుకుతూ, వర్షాకాలానికి స్వాగత సూచకంగా భావించే మృగశిర కార్తె సోమవారం ప్రారంభమైంది. ఈ కాలంలో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని, ఆకాశం మేఘావృతమవడంతో పాటు తొలకరి వర్షాలు కురిసే అవకాశాలు పెరుగుతాయి. రైతు సమాజం ఈ కార్తెను వ్యవసాయ కార్యకలాపాలకు అనుకూలమైన కాలంగా పరిగణిస్తుంది.హిందూ పంచాంగం ప్రకారం సూర్యుడు రోహిణి నక్షత్రం నుంచి మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించే సమయాన్ని మృగశిర కార్తెగా పేర్కొంటారు. ఈ సమయంలో వాతావరణంలో తేమ శాతం పెరిగి, నైరుతి రుతుపవనాల ప్రభావం క్రమంగా ప్రారంభమవుతుంది. ఫలితంగా పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంటుంది.ఈ ఏడాది రోహిణి కార్తె మే 25న ప్రారంభమై జూన్ 8న ముగియగా, అదే రోజున మృగశిర కార్తె ఆరంభమైంది. వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం మృగశిర కార్తె తొలి వారంలో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉండగా, రెండో వారం నుంచి వర్షాల తీవ్రత పెరిగే అవకాశము ంది. వ్యవసాయ నిపుణులు రైతులు వర్షాకాల సాగుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచిస్తున్నారు. మృగశిర కార్తెతో వర్షాకాలం ప్రారంభమవుతుందనే విశ్వాసం గ్రామీణ ప్రాంతాల్లో బలంగా ఉండటంతో రైతులు ఆశాజనకంగా ఎదురుచూస్తున్నారు.

# వరి కోయలు కోసిన వారిపైచర్యలు తీసుకోవాలి

- **వ్యవసాయ రెవిన్యూ పంచాయతీ రాజ్ అధికారులు అలసత్వం వీడాలి**
- **విహెచ్ పిఎస్ అధ్యక్షులు బిక్షపతి**

**సైదాపూర్ జూన్ 8 ( పీపుల్స్ డైరీ) :** సైదాపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో వరి కొయ్యకాలు కాల్చడం వల్ల కలిగే నష్టాలపై అధికారులు నిర్లక్ష్యంగా వారి యొక్క విధుల పట్ల నిర్లక్ష్య ధోరణి రైతులకు అనేక నష్టాలు జరుగుతున్న కారణంగా ఈ సందర్భంగా మాట్లాడుతూ, వరి కోత అనంతరం పొలాల్లో మిగిలిపోయే కొయ్యకాలను కాల్చడం వల్ల భూసారం దెబ్బతింటుందని, నేలలో ఉండే వానపాములు, బ్యాక్టీరియా, శిలీంధ్రాలు వంటి ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశిస్తాయని తెలపడంలో వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో . దీంతో నేలలో సేంద్రియ పదార్థం తగ్గిపోయి భూసారం క్షీణించే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా పంట అవశేషాలను కాల్చడం వల్ల కార్బన్ డైఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, మీథేన్ వంటి హానికర వాయువులు వాతావరణంలోకి విడుదలై పర్యావరణ కాలుష్యానికి దారితీస్తాయని, ప్రజల్లో శ్వాసకోశ సంబంధిత వ్యాధులు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.పంట అవశేషాల నిర్వహణలో భాగంగా రైతులు రోటవేటర్ వంటి యంత్రాల సహాయంతో వాటిని భూమిలో కలియదున్నాలని, అవశేషాలు త్వరగా కుళ్లేందుకు వేస్ట్ డికంపోజర్ లేదా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వినియోగించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ చట్టం, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం. 27 ప్రకారం పంట అవశేషాలను బహిరంగంగా కాల్చడం నిషేధమని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ. 5 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని అయినా మాకెందుకులే అనే విధంగా వ్యవహరిస్తున్నారని బిక్షపతి ఒక ప్రకటనలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు



# రైతులు సమగ్ర వ్యవసాయ విధానాన్ని అలవర్చుకోవాలి

- **వంట మార్పిడి చేపట్టాలని రైతులకు ఏడీఏ వాణి సూచన**



**హుస్నాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 8 :** ఏల్ నినో ప్రభావంతో అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు ఎదు-రవుతున్న నేపథ్యంలో రైతాంగం సమగ్ర వ్యవసాయ విధానాన్ని అలవర్చుకోవాలని హుస్నాబాద్ వ్యవసాయ శాఖ ఏడీఏ వాణి సూచించారు. హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ క్లస్టర్ గ్రామాల పరిధిలో సమగ్ర వ్యవసాయ క్లస్టర్ కార్యక్రమంలో భాగంగా మీర్జాపూర్‌లో నిర్వహిం చిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడా రు. రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి చేపట్టాలని, ఒకే పంటపై ఆధారపడకుండా పప్పుధా న్యాలు, కూరగాయల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. డీపీఎం వాసుదేవ్ మాట్లాడుతూ ఐఎఫ్‌సీ గ్రామాల్లో రైతులకు వివిధ సేవలు అందించేందుకు పల్లె మహిళా జీవనోపాధుల కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, సేంద్రియ ఎరువులు తదితర అవసరమైన సామగ్రి అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఏపీఎం తిరుపతి మాట్లాడుతూ భూసార అభివృద్ధి, చెరువుల పూడికతీత పనులకు చర్యలు చేపట్టామని, అలాగే వ్యవసాయ ఉత్పత్తుల విలువ వృద్ధి కోసం ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు దిశగా రైతులు ముందుకు రావాలని పిలుపుని చ్చారు. వాసన్ ఎన్జీవో ప్రతినిధి అనిల్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా మీర్జాపూర్ క్లస్టర్‌పై సమగ్ర నివేదిక రూపొందించామని, దానికి అనుగు ణంగా ప్రభుత్వ శాఖలు, ఇతర సంస్థల సహకారంతో అభివృద్ధి కార్యక్రమా లు అమలు చేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయ అధికారి పూజ మాట్లా డుతూ పంట మార్పిడి కార్యక్రమం లో రైతుల ందరూ భాగస్వాములు కావాలని, ఇందుకు వ్యవసాయ శాఖ నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్జాపూర్ సర్పంచ్ సంపత్ కుమార్, బల్లునాయక్ తండా సర్పంచ్ జవహర్, సీసీ బిక్షపతి, ఏఈవో సంగీత, ఉపసర్పంచ్ లుస్వర్ణకుమార్, మౌనిక, వీవో అధ్యక్షులు వాణి, భారతి, శారద, వీవోఏలు సుదర్శన్, సునీత, నిర్మలతో పాటు మహిళలు, రైతులు పాల్గొన్నారు.



# మంత్రి పొన్నం ప్రభాకర్‌కు లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**వంగర గ్రామ కాంగ్రెస్ నాయకుల డిమాండ్**



**భీమదేవరపల్లి జూన్ 8 (పీపుల్స్ డైరీ ) :** రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వారి కుటుంబం పై రంగయ్య పల్లి గ్రామానికి చెందిన లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వంగర గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు.మంత్రిపై మాట్లాడే స్థాయి,అర్హత తిరుప తిరెడ్డికి లేవని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. రంగయ్యపల్లి గ్రామస్తులను మోసం చేసి తన తప్పును కప్పిపుచ్చుకోవ డానికే తిరుపతిరెడ్డి మంత్రిపై అవాస్తవాలు మాట్లాడుతు న్నారని మండిపడ్డారు.ఎన్నికలకు ముందు రంగయ్యపల్లి గ్రామస్తులకు బతుకమ్మ ఆడుకోవడానికి ఒక ఎకరం భూమి విరాళంగా ఇస్తానని నమ్మించి,రిజిస్ట్రేషన్ లేని భూమిని చూపించి తిరుపతిరెడ్డి గ్రామస్తులను ఘోరంగా మోసం చేశాడన్నారు.ఈ విషయంపై గ్రామస్తులు ఎక్కడ తిరగబడతారో అనే భయంతోనే,ప్రజల దృష్టిని మళ్లించడానికి మంత్రిపై, ఆయన కుటుంబంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడన్నారు.కేవలం రాజకీయంగా ఫేమస్ అవ్వడానికి,తన రాజకీయ పబ్బం గడుపుకోవడానికే తిరుపతిరెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నాడన్నారు. సిద్దిపేటలో బోగస్ ఫార్మా కంపెనీ పెట్టి,అక్రమ పెట్టుబడుల పేరుతో కోట్ల రూపాయల మోసానికి పాల్పడితే,నాడు ప్రజలు బట్టలిప్పించి కొట్టిన విషయాన్ని తిరుపతిరెడ్డి గుర్తుంచుకో వాలన్నారు."బిడ్డ తిరుపతిరెడ్డి! ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు. ఇంకొకసారి మంత్రిపై గాని, వారి కుటుంబంపై గాని అనుచిత వ్యాఖ్యలు చేస్తే నిన్ను రోడ్లమీద తిరగనివ్వం" అని వంగర కాంగ్రెస్ పార్టీ తరపున నాయకులు తీవ్రంగా హెచ్చరించారు.లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి తన తప్పును తెలుసుకొని,వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ కు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. లేనిపక్షంలో వంగర కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్ర పరిణా మాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమం లో వంగర గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఒల్లాల రమేష్,మాజీ సర్పంచ్ ఆర్. వెంకట్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు గజ్జెల సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెప్యాల తిరుపతి రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీరామోజు మొండయ్య, గజ్జెల సంజీవ్, రాంచంద్రారెడ్డి, ఒల్లాల తిరుపతి,మ్యాదరి సదానందం, బత్తిని అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు మర్రి దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్ డైరీ
కరీంనగర్
మంగళవారం, 9 జూన్ 2026
సంపుటి : 18, సంచిక : 97


# ఫిలిప్పీన్స్‌ను కుదిపేసిన భీకర భూకంపం-కళ్లముందే కూలిన నగరాలు



**పీపుల్స్ డైరీ బీజింగ్/మనీలా :** దక్షిణ పసిఫిక్ మహాసముద్ర తీర దేశమైన ఫిలిప్పీన్స్‌లో సోమవారం తెల్లవారుజామున ఘోర విపత్తు సంభవించింది. ఊహించని రీతిలో సంభవించిన అత్యంత శక్తివంతమైన భూకంపం ఆ దేశాన్ని అతలాకుతలం చేసింది. నిద్రలో ఉన్న ప్రజలు ఒక్కసారిగా వచ్చిన భూప్రకంపనలతో ప్రాణభయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత అత్యంత ప్రమాదకరమైన స్థాయిలో నమోదవ్వడంతో భారీ ఆస్తి, ప్రాణ నష్టం సంభవించి ఉండవచ్చని ప్రాథమిక అంచనాలు వ్యక్తమవుతున్నాయి. భౌగోళికంగా అత్యంత సున్నితమైన ప్రాంతంలో ఈ భూకంపం రావడంతో పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం అంతర్జాతీయ అలర్ట్ జారీ చేసింది.

### జనరల్ శాంటోస్ నగరంలో వణుకు.

ఈ భీకర భూకంపం ధాటికి ఫిలిప్పీన్స్‌లోని ప్రముఖ నగరమైన జనరల్ శాంటోస్ (+వఅవతీఘశ్రీ ఝుశీం) తీవ్రంగా ప్రభావితమైంది. భూమి తీవ్రంగా కంపించడంతో నగరంలోని పలు బహుళ అంతస్తుల భవనాలు, వ్యాపార సముదాయాలు, నివాస గృహాలు క్షణాల వ్యవధిలో కళ్లముందే కుప్పకూలిపోయాయి. కాంక్రీట్ కట్టడాలు నేలమట్టమవుతుండటాన్ని చూసి స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. తెల్లవారు జామున ఇళ్లలో గాఢనిద్రలో ఉన్న ప్రజలతో పాటు, నైట్ షిఫ్ట్ డ్యూటీల్లో ఉన్న ఆఫీస్ సిబ్బంది భూమి విపరీతంగా కదలడాన్ని గమనించి, ప్రాణాలు దక్కించుకోవడానికి ఇళు,కార్యాలయాల నుండి జనం వీధుల్లోకి పరుగులు తీశారు. నగరమంతటా అరుపులు, కేకలతో యుద్ధ వాతావరణం తలపించింది.

### భూకంప కేంద్రం ఎక్కడ? సాంకేతిక వివరాలు

భూగర్భ శాస్త్రవేత్తల నివేదిక ప్రకారం, ఈ భూకంపం భూమి అంతర్భాగంలో చాలా తక్కువ లోతులో సంభవించడం వల్లే నష్టం తీవ్రత ఎక్కువగా ఉందని తెలుస్తోంది. రిక్టర్ స్కేలుపై ఈ భూకంప తీవ్రత 7.8 గా నమోదైంది. ఇది అత్యంత వినాశకరమైన భూకంపాల శ్రేణికి చెందినది. జనరల్ శాంటోస్ నగరానికి నైరుతి దిశగా సుమారు 8 మైళ్ల దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూ ఉపరితలం నుండి కేవలం 6.2 మైళ్ల (సుమారు 10 కిలోమీటర్లు) లోతులోనే ఈ ప్రకంపనలు చోటుచేసుకోవడం వల్ల ఉపరితలంపై తీవ్రమైన కుదుపులు వచ్చాయి.

### విరుచుకుపడనున్న సునామీ.

భూకంపం సముద్ర తీరానికి సమీపంలో సంభవించడంతో సముద్ర గర్భంలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. దీని ఫలితంగా ఫిలిప్పీన్స్ ప్రభుత్వ అధికారిక వర్గాలు మరియు విపత్తు నిర్వహణ సంస్థలు తీరప్రాంత ప్రజలను అప్రమత్తం చేశాయి. భూకంపం సంభవించిన కొద్దిసేపటికే తీరప్రాంతాల్లో 10 అడుగుల (సుమారు 3 మీటర్లు) ఎత్తున సునామీ అలలు విరుచుకుపడే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. సముద్ర తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు, ఎత్తైన ప్రదేశాలకు తరలిపోవాలని ఫిలిప్పీన్స్ ప్రభుత్వం అత్యవసర ఆదేశాలు జారీ చేసింది.

### పొరుగు దేశాలకూ పొంచి ఉన్న ముప్పు

ఈ భూకంపం యొక్క ప్రభావం కేవలం ఫిలిప్పీన్స్‌కే పరిమితం కాలేదు. పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం (Pacific Tsunami Warning Center) పొరుగున ఉన్న ఆగ్నేయాసియా దేశాలకు కూడా ముప్పు పొంచి ఉందని స్పష్టం చేసింది. ఫిలిప్పీన్స్, ఇండోనేషియా, మలేషియా తీరప్రాంతాల్లో హై అలర్ట్,మత్స్యకారులకు నిషేధం. అసాధారణంగా సముద్రపు అలలు ఎగిసిపడే అవకాశం ఉందని, ఆయా దేశాల కోస్ట్ గార్డ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అంతర్జాతీయ సంస్థలు సూచించాయి.

### సహాయక చర్యలు

ప్రస్తుతం ఫిలిప్పీన్స్ ప్రభుత్వం సైన్యాన్ని మరియు విపత్తు రక్షణ దళాలను రంగంలోకి దించింది. కూలిపోయిన భవనాల కింద ఎవరైనా చిక్కుకున్నారా అనే కోణంలో సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. విద్యుత్ సరఫరా మరియు కమ్యూనికేషన్ వ్యవస్థలు పూర్తిగా స్తంభించిపోవడంతో సహాయక చర్యలకు కొంత ఆటంకం కలుగుతోంది. రాబోయే కొన్ని గంటల పాటు ఆఫ్టర్ షాక్స్ (మళ్లీ చిన్నపాటి భూకంపాలు) వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు ఇళ్లలోకి వెళ్లకుండా బహిరంగ ప్రదేశాల్లోనే సురక్షితంగా ఉండాలని అధికారులు కోరారు.

# దళిత రైతుల భూముల్లోకి మురికి నీరు.. కలెక్టర్‌కు వినతి



**మేడ్చల్ కీసర, జూన్ 8(పీపుల్స్ డైరీ):** కీసర మండలంలోని దాయర గ్రామంలో సర్వే నెం. 248లో పట్టా భూములు కలిగిన దళిత (ఎస్సి--మాదిగ) రైతులు తమ వ్యవసాయ భూములకు జరుగుతున్న నష్టంపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కలిసి తమ సమస్యను వివరించారు. రైతుల కథనం ప్రకారం, సర్వే నెం. 249లో ఉన్న చీదం కుంట భూమిని అక్రమంగా లేఔట్ చేయడం వల్ల అక్కడ సహజంగా నిల్వ ఉండాల్సిన మురికి నీరు తమ వ్యవసాయ భూముల్లోకి చేరుతోందని తెలిపారు. దీంతో గత మూడు సంవత్సరాలుగా పంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, పొలాల్లో నీరు నిల్వ ఉండటంతో సాగు చేయడం కష్టసాధ్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న తమ కుటుంబాలు ఈ సమస్య కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని రైతులు పేర్కొన్నారు. చీదం కుంట భూమిపై జరిగిన అక్రమ లేఔట్ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి, మురికి నీరు పట్టా భూముల్లోకి రాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, గత మూడు సంవత్సరాలుగా జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని రైతులు విజ్ఞప్తి చేశారు. సమస్య తీవ్రతను గుర్తించి అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని దళిత రైతులు కోరారు.

# వీకర్ సెక్షన్ కాలనీ సమస్యలపై డిప్యూటీ కమిషనర్‌కు వినతి



**మేడ్చల్ జూన్ 08 (పీపుల్స్ డైరీ):-** పూడూర్ కిష్టాపూర్ కార్పొరేషన్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను స్థానిక నాయకులు డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలో డ్రైనేజీ పనుల కోసం రోడ్లను తవ్వి వదిలిపెట్టడంతో, రాబోయే వర్షాకాలంలో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగే అవకాశం ఉందని వారు వివరించారు. దీనిపై స్పందించిన డిప్యూటీ కమిషనర్, డ్రైనేజీ పనులు పూర్తయిన వెంటనే రోడ్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, కాలనీలో పలు హ్యాండ్‌పంపులు చెడిపోయి ఉండటంతో ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారని తెలియజేయగా, వెంటనే మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తామని చెప్పారు. కొన్ని వీధుల్లో గోదావరి తాగునీటి సరఫరా సక్రమంగా అందడం లేదని స్థానికులు ఫిర్యాదు చేయగా, సమస్యను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్, బీఆర్ఎస్ నాయకులు పవన్ కుమార్, సురేష్, ప్రవీణ్‌తో పాటు కాలనీ మహిళలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

### ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించబోమన్న అడిషనల్ కలెక్టర్లు




**మేడ్చల్, జూన్ 8(పీపుల్స్ డైరీ) :** జిల్లా ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని ఐ.డి.ఓ.సి. మీటింగ్ హాల్‌లో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్ర మానికి విశేష స్పందన లభించింది. ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించేందుకు అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ ఐఏఎస్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి మాలతి సంయుక్తంగా పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో మొత్తం 106 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. వీటిలో ప్రధానంగా భూ సమస్యలు, ఆసరా పింఛన్లు, రేషన్ కార్డులు, అలాగే స్థానిక సంస్థల పరిధిలోని డ్రైనేజీ, తాగునీటి సమస్యలకు సంబంధించిన వినతులు అధికంగా ఉన్నాయి. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్లు మాట్లాడుతూ, ప్రజావాణికి వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించాలని ఆదేశించారు. చట్ట పరిధిలో పరిష్కరించగల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా విని పరిష్కారానికి చర్యలు తీసుకునే వేదికగా ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# మంత్రి పొన్నంపై లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

- లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి రాజకీయ లబ్ది కోసమే ఇలాంటి ఆరోపణలు
- భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ నాయకులు

భీమదేవరపల్లి మండలం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పై రంగయ్య పల్లి గ్రామానికి చెందిన లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి చేసిన అనుచిత వాక్యాలను మండల కాంగ్రెస్ నాయకులు ఖండిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగయ్య పల్లి గ్రామానికి చెందిన లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి,ఎంఆర్ఓ కార్యాలయంలో మెజిస్ట్రేట్ పట్ల ఇష్టారాజ్యంగా మాట్లాడటాన్ని, మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి రాజకీయ లబ్ది కోసమే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఒక బీసీ నాయకుడైన మంత్రి పొన్నం ప్రభాకర్ పై బురద జల్లడం సరైంది కాదన్నారు. బతుకమ్మ కుంట ఆటస్థలం విషయంలో లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి ఒక భూమిని కొనుగోలు చేసేటప్పుడు అది చట్టపరంగా సరిగ్గా ఉందో లేదో చూసుకోవాల్సి ఉండెనని నాయకులు పేర్కొన్నారు. ఆ భూమి క్లియర్ గా ఉందని నమ్మించి,మంత్రి ని పిలిపించి పూజా కార్యక్రమాలు చేయించారని తెలిపారు. ఆ తర్వాత అది చట్టపరమైన వివాదంలో ఉందని తేలడంతో, మంత్రి ఆదేశాల మేరకు తాము ఎంఆర్ఓ తో మాట్లాడి పూర్తి సర్వే చేయించామని వెల్లడించారు. సర్వేలో అక్కడ ఉండాల్సిన భూమి కంటే ఎక్కువ ఉన్నట్లు తేలిందని,ఈ విషయమై లీగల్ ప్రాసెస్ ప్రకారం వెళ్దామని రంగయ్యపల్లి సర్పంచ్ భర్తకు,సంబంధిత వ్యక్తులకు స్పష్టం చేసినట్లు వివరించారు. ఈ నిజాలన్నింటినీ దాచిపెట్టి, కేవలం మండలంలో రాజకీయంగా లబ్ది పొందడానికే తిరుపతి రెడ్డి అధికారులపై, మంత్రిపై వారి కుటుంబ సభ్యులపై



తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ మండలంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అందరం కలిసి కష్టపడ్డామని,ఇక్కడ ఎవరూ ఒకరి కింద ఆజమాయిషీ చలాయించడం లేదని హితవు పలికారు. ఇకనైనా లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి మంత్రి పై, అధికారులపై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను మానుకోవాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్ర పరిణామాలు ఉంటాయని మండల కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు

# కళ్యాణ లక్ష్మి, షాదీ ము బారక్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి

### కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



**మెట్ పల్లి జూన్ 8:(పీపుల్స్ డైరీ) :** కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ క ల్వకుంట్ల సంజయ్ మెట్ పల్లి పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మెట్‌పల్లి మండలం మరియు మెట్‌ప ల్లి పట్టణానికి చెందిన లబ్ధి దారులకురూ.69,08,004(అరవై తొమ్మిది లక్షల ఎని మిది వేల నాలుగు రూపా యలు) విలువైన 69 కళ్యా ణ లక్ష్మి, షాదీ ముబారక్ చె క్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ, పే ద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం త గ్గించాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవే శపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు దేశాని కే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఈ పథకాల ద్వా రా లక్షలాది పేద కుటుంబా లకు ఆర్థిక భరోసా లభించిందని, ఆడబిడ్డల పెళ్లిళ్ల విష యంలో కేసీఆర్‌ఎల్లప్పుడూ అండగా నిలిచారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ల క్ష్యంగా కేసీఆర్ అమలు చే సిన పథకాలు తెలంగాణ అభివృద్ధికి బాటలు వేసాయ ని, బీఆర్ఎస్ ప్రభుత్వం పే దల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని ఎ మ్మెల్యే తెలిపారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో వార్డు సభలు...



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 8 :** హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం 4, 6, 7, 9, 16 వార్డులలో సంబంధిత వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన వార్డు సభలు నిర్వహించారు. ఈ సభలకు ముఖ్య అతిథిగా పురపాలక సంఘ చైర్‌పర్సన్ దండి లక్ష్మి హాజరయ్యారు. వార్డు సభల అనంతరం ఆయా వార్డుల్లో రోడ్ల శుభ్రత, డ్రైనేజీల పరిశుభ్రత, మొక్కల నాటడం, క్రిమిసంహారక మందుల స్ప్రేయింగ్, బ్లీచింగ్ చల్లించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పట్టణ పరిశుభ్రతకు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనల ప్రకారం చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి పురపాలక సంఘ వాహనాలకు అందించాలని సూచించారు. అలాగే వార్డుల్లో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు పిల్లి తిరుపతి, గడిపె సంపత్, వైద్యం కిరణ్ ప్రసాద్, కో-ఆప్షన్ సభ్యురాలు పున్న లావణ్య, మున్సిపల్ అధికారులు, జవాన్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన డ్రైనేజ్ నిర్మాణం కోసం డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం



**మేడ్చల్, జూన్ 8(పీపుల్స్ డైరీ) :** మేడ్చల్ మున్సిపాలిటీ 297వ డివిజన్ పరిధిలోని కీ.శే. లవంగ జగదీశ్వరయ్య ఇంటి నుండి ప్రస్తుత బస్తీ దవాఖాన వరకు ఉన్న డ్రైనేజ్ పైపులు పలు చోట్ల దెబ్బతిని, మ్యాన్‌హోల్స్ నుంచి మురుగునీరు రోడ్లపైకి పొంగిపొర్లుతున్న నేపథ్యంలో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలంటూ మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి మేడ్చల్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పాత డ్రైనేజ్ పైపుల స్థానంలో నూతన పైప్‌లైన్ నిర్మించి, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన కోరారు. కాలనీలో పరిశుభ్రతకు భంగం కలుగడంతో పాటు ప్రజారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి కానుకంటి వంశీ విజయ్ వంజరి పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి

### టౌన్ అధ్యక్షురాలు భూక్య మంగమ్మ



**మరిపెడ , జూన్ 8(పీపుల్స్ డైరీ) :** కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలన 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి జాతీయ పార్టీ చేపట్టనున్న కార్యక్రమంలో భాగంగా మరిపెడ పట్టణ అధ్యక్షురాలు భూక్యా మంగమ్మా అధ్యక్షతన అమ్మ పేరు మీద ఒక చెట్టు అనే నినాదంతో మరిపెడ మండల కేంద్రంలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కన్వీనర్ ఓద్దిరాజు రామచంద్ర రావు పాల్గొనడం జరిగింది అనంతరం మాట్లాడుతూ పర్యావరణహితం కోరుతూ నరేంద్ర మోడీ పిలుపుమేరకు అమ్మ పేరు మీద ఒక చెట్టు కార్యక్రమాన్ని ప్రతి పోలింగ్ బూత్ లో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు కట్టొజు గంగాధర్‌జిల్లా కార్యదర్శి నంద్యాల అశోక్ . పల్లె సందీప్ జిల్లా నాయకులు పాల్వాయి భాస్కర్. జనార్ధన్ .కాంతమ్మ పులి శ్రీనివాస్ బొమ్మనపల్లి నాగరాజ్. జక్కుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ల సమస్యల పై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి

**సచివాయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో సమావేశమైన బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బీసీ సంఘాల నేతలు**



**హుస్నాబాద్ జూన్ 8, (పీపుల్స్ డైరీ ) :** రాష్ట్రం లో బీసీ గురుకులాలు , హాస్టల్ లకు సొంత భవనాలు నిర్మించాలని ,పెండింగ్ ఫీజుల బకాయిలు చెల్లించాలని , బీసీ రిజర్వేషన్ల రోస్టర్ విధానం సవరించాలని ,విదేశీ విద్య నిధి సంఖ్య పెంచాలని , బీసీ సంక్షేమ శాఖ లో బీసీ ఉద్యోగులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరిన బీసీ సంఘాల నేతలు.సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ ,కార్యదర్శి పృధ్వీ గౌడ్ , బలరాం, సాయి మహేందర్, తదితరులు

# గ్యాస్ ధరలను పెంచి సామాన్యుడుపై భారం

**కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బడుకోలు దేవేందర్ రెడ్డి**



**చిగురుమామిడి,జూన్ 08(పీపుల్స్ డైరీ) :** సామాన్యుల నడ్డి విరిచేలా పదేపదే ధరలు పెంచుతూ మోదీ ప్రభుత్వం మోసం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బడుకోలు దేవేందర్ రెడ్డి మండిపడ్డారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మాచమల్ల రమణయ్యతో కలిసి దేవేందర్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పేద ప్రజల నడ్డివిరిచేల వ్యవహరిస్తూ,ధనిక మిత్రుల ఖజానాను నింపడమే లక్ష్యంగా మోడీ ఫార్ములా పనిచేస్తుందని ఆరోపించారు. సామాన్య ప్రజల బాగోగులు ప్రభుత్వానికి పట్టడం లేదని,ద్రవ్యోల్బణంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇప్పటికే నిత్యవసర సరుకులు పెంపుతో కుదేలవుతున్న సామాన్యుడు,మరోసారి బెంబేలెత్తిపోతున్నరన్నారు. వెంటనే పెంచిన గ్యాస్,పెట్రోల్, డీజిల్, ఎరువుల ధరను తగ్గించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సిన అవసరం ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాచమాల్ల రమణయ్య,వార్డు సభ్యుడు కొంకట బిక్షపతి, విజయ్, తదితరులు ఉన్నారు.

# గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతాం

**గ్రామ సభలో సర్పంచ్ గూడెల్లి కల్పన తిరుపతిరెడ్డి....**



**భీమదేవరపల్లి జూన్ 08:(పీపుల్స్ డైరీ ) :** గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామ సర్పంచ్ గుడెల్లి కల్పన తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.. ఈ సందర్భంగా 99 రోజుల ప్రజా ప్రగతి ప్రణాళిక లో భాగంగా సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ప్రస్తావించారు.. అనంతరం మాట్లాడుతూ ప్రజలు సమన్వయంతో ఉండాలని, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, ఎంపీ ఓ నాగరాజ్, మండల వ్యవసాయ అధికారి పద్మ, అసిస్టెంట్ లైన్ మెన్ సుధాకర్, ఎంఈఓ సునీత రాణి, ఏపీవో కుమారస్వామి, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, మల్లారం గ్రామ సర్పంచ్ గూడెల్లి కల్పన తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ సుమన్, వార్డు సభ్యులు ఎదునూరి శ్రీధర్, కన్నబోయిన రమేష్, చింతరాజు, పద్మ, సంపూర్ణ, రజిత, రజిత, ఫీల్డ్ ఆఫీసర్ రాధిక, పంచాయతీ కార్యదర్శి సమ్మయ్య, జిపిఓ సంపత్, ముల్కనూర్ పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ఉప్పల్ డిగ్రీ కాలేజీకి భూమికోసం నిధులను కేటాయించండి

**సీఎం రేవంత్‌రెడ్డిని కోరిన పరమేశ్వర్‌రెడ్డి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఉప్పల్), జూన్ 08:** ఉప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు భూమితో పాటు భవనాల నిర్మాణానికి నిధులను కూడా కేటాయించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ మందుముల రజితా పరమేశ్వర్‌రెడ్డి కోరారు. ఉప్పల్ భగాయత్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఎంఎంసీ కార్యాలయం, 100 పడకల ఏరియా ఆస్పత్రి నిర్మాణాలకు భూమి పూజ తర్వాత జరిగిన సభ వేదికపై వజ్రేష్ యాదవ్, పరమేశ్వర్‌రెడ్డి, రజితా పరమేశ్వర్‌రెడ్డి వినతిపత్రాలను అందచేశారు. ఉప్పల్‌లో డిగ్రీ కళాశాలను ఐదారేళ్ల క్రితమే ఏర్పాటు చేశారన్నారు. కానీ, నేటికి డిగ్రీ కళాశాల పాఠశాల భవనంలోనే నడుస్తుందన్నారు. దీంతో ఉప్పల్ భగాయత్‌లో 5 ఎకరాల స్థలంతో పాటు భవనాల నిర్మాణానికి నిధులను కేటాయించాలని కోరారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించారు. తక్షణమే స్థల కేటాయింపు, నిధుల కోసం నివేదికను పంపించాలని అధికారులకు ఆదేశించారు.

# ప్రతి ఒక్కరి ఇంట్లో ఇంకుడు గుంత ఉండాలి

**మున్సిపల్ కమిషనర్ రమేష్**

- **వర్షాకాలం ముందు జాగ్రత్తలు తీసుకోవాలి**
- **ప్రభుత్వ పథకాల అర్హులందరికీ అందాలి**
- **కౌన్సిలర్ రాథోడ్ జైపాల్ నాయక్**



**తూప్రాన్, జూన్ 08 :**మెదక్ జిల్లా మున్సిపాలిటీలోని నాలుగో వార్డులో ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా సోమవారం నాలుగో వార్డులోని ముదిరాజ్ సంఘం వద్ద నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్ జైపాల్ నాయక్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జైపాల్ నాయక్ కౌన్సిలర్ మాట్లాడుతూ వర్షాకాలకు సీజన్లో ప్రజలు ముందు జాగ్రత్త తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలాగే మున్సిపాల్సిన మున్సిపాలిటీ నుంచి కావలసిన జాగ్రత్తలు తెలిపారు. వార్డులోని వీధి దీపాలు బాగు చేయాలని అలాగే వర్షపు నీరు ఆగేచోట ముందు జాగ్రత్తలు తీసుకోవాలని నూతన పింఛన్దారులకు, నూతన ఇంద్రమ్మ ఇండ్ల లబ్ధి దారులకు, అర్హులందరికీ ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు. మున్సిపల్ కమిషనర్ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందరికీ అందే విధంగా కృషి చేస్తామని, అలాగే వర్షాకాలపు నీళ్లు ఆగేచోట ముందు జాగ్రత్తలు చేపడతామని అన్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజలందరూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలు అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ప్రజా ప్రతినిధులు కూడా ప్రభుత్వ పాఠశాల చేర్పించాలని, అప్పుడే ప్రభుత్వ విద్యా సంస్థపై నమ్మకం ఉంటుందని, ప్రజలు కూడా ఆలోచించి కార్పొరేట్ స్కూల్లోకి వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను పంపించాలని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ మహేష్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ప్రత్యూష, వర్క్ ఇన్స్పెక్టర్ వేదాంత, అంగన్వాడీ టీచర్ పద్మ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెటర్ నెవీన్ మానిత్ ను అభినందించిన జగ్గారెడ్డి

- **క్రికెట్ లో మరింతగా రాణించేందుకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని క్రికెటర్ మానిత్ కు హామీ**



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్,08 :** సంగారెడ్డి పట్టణానికి చెందిన వర్ధమాన క్రికెటర్ నెవిన్ మానిత్‌ను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. మానిత్ ప్రతిభను మానిత్ తండ్రి, కాంగ్రెస్ నాయకుడు, ఫిజియోథెరపిస్ట్ అయిన మధు ద్వారా తెలుసుకున్న ఆయన, భవిష్యత్తులో మంచి క్రికెటర్ గా ఎదగడానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. మానిత్ ఇంకా మెరుగైన శిక్షణ పొందడానికి, వేర్వేరు టోర్నమెంట్లలో ఆడటానికి అయ్యే పూర్తి ఖర్చులను తానే భరిస్తానని జగ్గారెడ్డి భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో మరింత బాగా ఆడి సంగారెడ్డి జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని జగ్గారెడ్డి ఆకాంక్షించారు. జాతీయ స్థాయి-ంలో రాణి స్తున్న 18 ఏళ్ల నవీన్ మానిత్ ఇటీవలే ఇంటర్ పూర్తి చేశాడు. చిన్నప్పటి నుండి క్రికెట్ మీద ఉన్న ఇష్టంతో కష్టపడి ఆడుతూ రాణిస్తున్నాడు. జాతీయ స్థాయి లో ప్రతిభ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్ జి ఎఫ్ ఐతరపున 2024 లో బీహార్ (పాట్నా) లో జరిగిన అండర్-17 జాతీయ పోటీల్లో తెలంగాణ తరపున ఆడాడు. 2026 లో చండీగఢ్‌లో జరిగిన అండర్-19 జాతీయ పోటీల్లో కూడా పాల్గొని రాణించాడు. వెంకటస్వామి గోల్డ్ కప్ సీనియర్ లీగ్‌లో మెదక్ జిల్లా తరపున ఆడుతూ మహబూ బ్‌నగర్ జట్టుపై హాఫ్ సెంచరీ చేశాడు. ఢిల్లీలోని ఒక ప్రముఖ క్లబ్ తరపున ఆడుతూ అద్భుత మైన సెంచరీ చేశాడు ప్రస్తు తం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లీగ్స్‌లో స్పోర్టి క్లబ్ తరపున ం20, వన్డే, టూ-డే మ్యాచ్‌లు ఆడుతున్నాడు కోచ్‌ల శిక్షణలో రాటుదేలి ఆరవ తరగతి నుంచే ఎమ్మెస్ క్రికెట్ అకాడమీలో కోచ్ చంద్రమౌళి, ఇనాంల దగ్గర మానిత్ క్రికెట్ నేర్చుకున్నాడు. ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి ప్రోత్సాహంతో మరింతగా ఎదిగాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఇక్బాల్ క్రికెట్ అకాడమీలో కోచ్ ఇక్బాల్ దగ్గర శిక్షణ పొందుతున్నాడు.. ఈ అభినందన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, మాజీ క్రికెటర్ రఘు తదితరులు పాల్గొని మానిత్‌ను అభినందించారు. జగ్గారెడ్డి ఇచ్చిన మద్దతుతో మానిత్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తంచేశారు.

# తాగునీటి సమస్యలపై ఈడీకి వినతిపత్రం ఇచ్చిన తుంగతుర్తి రవి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఉప్పల్, జూన్ 08 :** ధరణి కాలనీ మల్లికార్జున నగర్ కాలనీ తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఉప్పల్ జోన్ హెచ్ఎండబ్ల్యు ఎస్ఎస్ బి ఈడీ పంకజకు సోమవారం వినతి పత్రం అందజేశారు. మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 9వ డివిజన్ మేడిపల్లి ధరణి కాలనీలో నూతన నీటి పైప్‌లైన్ ఏర్పాటు చేసి తాగునీటి సరఫరాను మెరుగుపరచాలని, అదేవిధంగా 10వ డివిజన్ పీర్జాదిగూడ మల్లికార్జున నగర్‌లో రోడ్డు నెం 01 నుండి రోడ్డు నెం 06 వరకు ప్రస్తుతం ఉన్న 90 మిమీ హెచ్‌డిపిఈ పైప్‌లైన్‌కు అనుసంధానంగా 150 మిమీ డిఐ వాటర్ సప్లై పైప్‌లైన్ ఏర్పాటు చేసి అవసరమైన జంక్షన్లు కల్పించాలని కోరుతూ ఉప్పల్ జోన్ హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్బి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజకు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ధరణి కాలనీ సభ్యులు మల్లికార్జున నగర్ వాసులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, ధరణి కాలనీలో కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ నీటి పైప్‌లైన్ వ్యవస్థ అందుబాటులో లేకపోగా, మరికొన్ని ప్రాంతాల్లో పైప్‌లైన్ ఉన్నప్పటికీ సరిపడా తాగునీటి సరఫరా జరగడం లేదని తెలిపారు. దీంతో కాలనీవాసులు నిత్యం తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు, అలాగే ధరణి కాలనీ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేకపోవడంతో మున్సిపల్ అధికారిలకు తెలిపటం తో వారు కూడా కాలనీలో సమస్య ఉన్న చోట పరిశీలించటం జరిగింది. ధరణి కాలనీలో నూతన పైప్‌లైన్ ఏర్పాటు, తాగునీటి సరఫరా సామర్థ్యాన్ని పెంచే చర్యలు, అలాగే మల్లికార్జున నగర్‌లో ప్రతిపాదిత పైప్‌లైన్ పనులను త్వరితగతిన మంజూరు చేసి అమలు చేయాలని తుంగతుర్తి రవి కోరారు. ఈ వినతిపై స్పందించిన ఈడీ పంకజ సంబంధిత ప్రతిపాదనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జంగా చారి, అంజిరెడ్డి, చింతం చంద్రశేఖర్ ధరణి కాలనీ ప్రెసిడెంట్, భీమిడి శ్రీనివాసరెడ్డి జనరల్ సెక్రెటరీ, గోపిరెడ్డి కృష్ణారెడ్డి వైస్ ప్రెసిడెంట్, సామ తిరుమలరెడ్డి, మంచాల ప్రకాష్ కారుపోతుల శేఖర్, లింగాల శ్రీనివాస్ గౌడ్, శంకరా చారి సతీష్ శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి నియోజకవర్గంలో బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్,08 :**బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై సంగారెడ్డి నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, రెండు మున్సిపాలిటీల సమన్వయ కర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నియమించిన పార్టీ సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇంచార్జి చంద్ర గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సభ్యత్వ నమోదు ఇంచార్జి చంద్ర గౌడ్ ని శాలువాతో సన్మానించారు. అనంతరం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధించిన కార్యాచరణపై సమన్వయ కర్తలతో విస్తృతంగా చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. తప్పుడు హామీలు, అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను గడపగడపకు తీసుకెళ్లుతూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇంచార్జి చంద్ర గౌడ్ మాట్లాడుతూ, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సమన్వ యంతో విజయవంతం చేయాలని కోరారు. ఈసారి డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసి పార్టీ బలాన్ని చాటాలని సూచించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి పట్టణ సమన్వయ కర్తలు హకీం, వెంకటేశ్వర్లు , విజేందర్ రెడ్డి డాక్టర్ శ్రీహరితో పాటు నలుగురు సభ్యులు, సంగారెడ్డి మండలం సమన్వయ కర్తలు చక్రపాణి తో పాటు నలుగురు సభ్యులు , కంది మండలం సమన్వయ కర్తలు మధుసూదన్ రెడ్డి, కొండల్ రెడ్డి తో పాటు ముగ్గురు, కొండాపూర్ సమన్వయ కర్తలు విఠల్ తో పాటు ఐదుగురు సభ్యులు , సదాశివపేట పట్టణ సమన్వయ కర్తలు చీల మల్లన్న, కోదూరు రమేష్ తో పాటు ముగ్గురు సభ్యులు, సదాశివపేట మండల సమన్వయ కర్తలు ఆంజనే యులు తో పాటు ఏడుగురు సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి , మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి మనోహర్ గౌడ్, సుధీర్ రెడ్డి, మల్లా గౌడ్ తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్**



**సిద్దిపేట కలెక్టరేట్, జూన్ 08:** ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రజావాణి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ పేర్కొన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జిదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న అదనపు కలెక్టర్, అందిన ప్రతి ఫిర్యాదును సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బాధితులకు త్వరిత గతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ప్రజా వాణిలో అందిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా పరిశీలించి, అర్జిదారులు మళ్లీ అదే సమస్యతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా సమర్థవం తంగా పని చేయాలని అధికారుల కు సూచిం చారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 188 దరఖాస్తులు అందినట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో డీఆర్ఓ నాగరాజమ్మ, ఎస్‌డీసీ వరలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మంజులను అభినందించిన ఏపీ మంత్రి



**మట్టెవాడ, జూన్ 8 (పీపుల్స్ డైరీ) :** ఈ నెల 6, 7 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని రాజమహేంద్రవరం గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలో శ్రీ శ్రీ కళావేదిక, చైతన్య సారస్వత పరిషత్ సంయుక్తంగా నిర్వహించిన 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల్లో హనుమకొండకు చెందిన ప్రముఖ కవయిత్రి, చిత్రకారిణి అయిన డాక్టర్ మంజుల సాగంటి తనదైన శైలిలో తెలుగు భాషపై తనకున్న అభిమానాన్ని, అమ్మ భాష అయిన తెలుగు భాషకు ప్రాముఖ్యత ఇవ్వాలని స్వయంగా రాసి కవితా గానం చేసినందుకు, తెలుగు భాష, కళల పట్ల చేస్తున్న సేవకు, చేస్తున్న సామాజిక కార్యక్రమాలను అభినందిస్తూ ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీ, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ చైతన్య రాజు చేతుల మీదుగా సన్మానంతో పాటు మంత్రి నుండి పలు ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రజిత బిల్వాలతో స్వామివారికి అలంకరణ



మట్టెవాడ, జూన్ 8 (పీపుల్స్ డైరీ) : వరంగల్ స్టేషన్ రోడ్డులోని ఆకారపు కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం అధిక మాసం పురుషోత్తమ మాసం అష్టమి తిథిని పురస్కరించుకొని స్వామివారికి 33 రజిత బిల్వదళాలతో అలంకరణ చేశారు. స్వామివారికి పంచామృత అభిషేకం చేసి కాశీ విశ్వేశ్వర స్వామివారిని మహాకాళేశ్వరుడుగా అలంకరించి నీరాజనం మంత్రపుష్పాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు లంకా శివకుమార్ శర్మ, ఫణి శర్మ, ఆలయ ఫౌండర్ ట్రస్టీ ఆకారపు హరీష్ స్వాతి దంపతులు, ఆలయ ఈఓ పి.కిషన్ రావు, సిబ్బంది సాగర్, నగేష్, లక్ష్మి, అరుణ, భక్తులు మాధురి, లక్ష్మి, సునీత, వాణి, సతీష్ కుమార్, స్వాతి, యువరాజ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బల్దియా ప్రజావాణిలో 66 ఫిర్యాదుల స్వీకరణ



మట్టెవాడ, జూన్ 8 (పీపుల్స్ డైరీ) : బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాలులో సోమవారం జావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సూపరిండెంట్ ఇంజనీర్ (ఎస్.ఈ) రాజ్ కుమార్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు నగర ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అందచేసిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇలా ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ 19, ఇంజనీరింగ్ 21, రెవిన్యూ 08, హెల్త్ అండ్ శానిటేషన్ 12, నీటి సరఫరా 04, హార్టికల్చర్ 02 మొత్తం కలిపి 66 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో సిపి రవీందర్ రాడేకర్, డిఎఫ్ఓ శంకర్ లింగం, ఈఈ సంజయ్ కుమార్, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, పన్నుల అధికారి రామకృష్ణ, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, హెచ్ఓ లక్ష్మారెడ్డి, అన్ని వింగ్ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడాలి : మారేపల్లి మల్లేష్



**చిట్యాల, జూన్ 8 (పీపుల్స్ డైరీ) :** భూపాలపల్లి జయశంకర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో చిట్యాల మండల కేంద్రంలో ఉన్న సర్వే నంబర్ 59/1లో ఎనిమిది గుంటల ప్రభుత్వ భూమిని కాపాడాలని కబ్జా చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మండల రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి సర్వే నిర్వహించి భూమిని కాపాడి ప్రభుత్వ గోదాం నిర్మించాలన్నారు. ప్రభుత్వం అధికారుల నుండి స్పందన రాకపోతే ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బందు సుజాత బుర్ర స్వాతి పాల్గొన్నారు.

## నైన్‌పాక - నేరేడుపల్లి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి

### జిల్లా అధ్యక్షులు రాజయ్య మాదిగ



**చిట్యాల, జూన్ 8 (పీపుల్స్ డైరీ) :** చిట్యాల మండలంలోని నైన్ పాక - భూపాలపల్లి మండలం నేరేడు పల్లి మధ్యలో గల మోరంచ వాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జి కలగానే మిగులుతుందని ఎమ్మార్పీఎస్ టీఎస్ జయశంకర్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. ఈసందర్భంగా ఆయన అర్థాంతరంగా నిలిచిపోయిన బ్రిడ్జిని సోమవారం పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ 2022 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం సుమారు 6 కోట్ల నిర్మాణ వ్యయంతో నిర్మించ తలపెట్టిన బ్రిడ్జి ఇప్పటికి పూర్తికాకపోవడం పట్ల పాలకుల అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని బ్రిడ్జి నిర్మాణం పూర్తి ఐతే జిల్లా కేంద్రానికి సులువుగా ప్రయాణం చేయచ్చు అనుకున్న ప్రజల ఆశలు అడియాశలు అయ్యాయని ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి ఐతే పరిసర గ్రామ ప్రజలు భూపాలపల్లి జిల్లా కేంద్రానికి వెళ్లడం సులువు ఐతుందని బ్రిడ్జి నిర్మాణం కాక పోవడం మూలంగా సుమారు 20 కిలోమీటర్లు ఎక్కువగా ప్రయాణం చేసి భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చేరుకోవాల్సిన పరిస్థితి దాపూరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా స్థానిక శాసనసభ్యులు, అధికారులు స్పందించి మళ్ళీ బ్రిడ్జి పనులు మొదలు పెట్టి పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# బూత్ లెవెల్ ఏజెంట్లు పార్టీకి సైనికుడిలా పనిచేయాలి!

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



**మట్టెవాడ, జూన్ 8 (పీపుల్స్ డైరీ) :** ఎన్నికల సమయంలో మాత్రమే కాదు ఓటర్ల జాబితాల సవరణ జరిగే ప్రతి దశలోనూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు స్పష్టం చేశారు. సోమవారం వరంగల్ లోని ఎం.కె నాయుడు హోటల్ లో నిర్వహించిన నియోజక వర్గ స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్ల (బిఎల్ఏ) అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్, అబ్జర్వర్ శంకర్ నాయక్, ఎమ్మెల్సీ, కేతూరి వెంకటేష్, షామీర్పేట్ రాజేష్ తో కలిసి బూత్ స్థాయి నాయకులకు ఎస్.ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్‌రావు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఓట్లు వేశాం కదా అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రేపు మన ఓటే జాబితా లో లేకుండా చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పలు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల పేరుతో జరిగిన అవక తవకల కారణంగా ముఖ్యమంత్రులుగా పనిచేసిన నాయకులే తమ సొంత నియోజకవర్గాల్లో ఓడిపోయిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. అందుకే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రతి బిఎల్ఏ, ప్రతి బూత్ అధ్యక్షుడు ఓటు హక్కు పరిరక్షణ కోసం యోధుడిలా పనిచేయాలి అని కొండా మురళి పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఓటు చోరీ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శ కత లేకపోవడంపై చేస్తున్న పోరాటం కేవలం కాంగ్రెస్ పార్టీ కోసమే కాదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమేనని అన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని కొండా మురళి అన్నారు. బిఎల్ఏలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితాలను పరిశీలించాలని, కొత్త ఓటర్ల నమోదు, మారిన చిరునామాల సవరణ, తొలగించబడిన పేర్ల గుర్తింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు అందేలా చూడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. ఓటర్ల జాబితానే ఎన్నికల్లో విజయానికి తొలి అడుగు, బూత్ బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుంది. బీజేపీ కుట్రలను క్షేత్రస్థాయిలోనే తిప్పికొట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఈ సందర్భంగా కొండా మురళి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ మీసాల ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పోలింగ్ బూత్ ఏజెంట్లు మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ



**మొగుళ్లపల్లి జూన్ 8 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని విద్య వనరుల కేంద్రంలో ప్రభుత్వ ఉచిత పాఠ్య పుస్తకాలను జయశంకర్ జిల్లా విద్యాశాఖాధికారి, ముద్దమల్ల రాజేందర్, చేతుల మీదుగా పంపిణీ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేయాలని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీఈవో సూచించారు. నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని ఆదేశించారు. బడిబాటలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకో వాలని, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి లింగాల కుమారస్వామి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ చంద్రమౌళి, సి ఆర్ పి రాములు, శ్రీనివాస్, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి , మహేష్, కొమురెల్లి, రమేష్, పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు

**నర్సింహులపేట, జూన్.08 (పీపుల్స్ డైరీ) :** విద్యార్థులు క్రీడల్లో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఖమ్మం ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ గణేష్, వంగాల ట్రస్టు చైర్మన్ వంగాల ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని జయపురం గ్రామంలో 40 రోజుల పాటు నిర్వహించిన వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జయపురం గ్రామానికి చెందిన కీర్తిశేషులు వంగాల సుదర్శన్ రెడ్డి,వంగాల రాంచంద్రారెడ్డి వారి జ్ఞాపకార్థం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వంగల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆర్థిక సహకారంతో గ్రామంలోని విద్యార్థి, విద్యార్థినీలకు ఏర్పాటు చేసిన వాలీబాల్, టెబుల్ టెన్నిస్ క్రీడలో ఉచితంగా రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు కోచ్ నెలకుర్తి వీరారెడ్డి శిక్షణ అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడలో రాణిస్తే ఉద్యోగాలు వస్తారన్నారు. వాలీబాల్, టేబుల్ టెన్నిస్ సమ్మర్ క్యాంపును 40రోజుల పాటు నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈ వేసవి సెలవుల్లో నచ్చిన ఆటలో ఆరితేరేలా సమ్మర్ కోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకొని రానున్న రోజుల్లో క్రీడలో రాణించి పుట్టిన ఊరికి, మండలానికి, జిల్లా కు పేరు ప్రఖ్యాతులు తీసుకరావాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యతలను వెలికితీసేందుకు కృషి చేయాలన్నారు. క్రీడల పట్ల ఆసక్తి కలిగిన వారిని ఆ దిశలో ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు. క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం చేకూరుతుందన్నారు. ఇటీవల జాతీయస్థాయిలో రాణించిన క్రీడాకారులకు వంగాల ట్రస్ట్ ఆధ్వర్యంలో శాలువా, షీల్డ్ అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మధిర ఎక్సైజ్ సీఐ జంపాల రామూర్తి, స్థానిక ఎస్సై బానోతు వెంకన్న, ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య, ఎస్ఎంసి మాజీ చైర్మన్ రావుల శ్రీను, వ్యాయామ ఉపాధ్యాయులు రఘోత్తమ్ రెడ్డి, ఉప్పల్ రెడ్డి, శ్రీరామ్ సిటీ ఫైనాన్స్ రివిజనల్ మేనేజర్ ఇమామ్ పాషా, రాచమల్ల విజయ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## భూమి కొనుగోలు వివాదంలో కత్తితో దాడి

**చిట్యాల, జూన్ 8(పీపుల్స్ డైరీ) :** భూమి కొనుగోలు విషయమై జరిగిన వివాదాన్ని మనసులో పెట్టుకొని ఒక వ్యక్తిపై కత్తితో ప్రాణాంతక దాడికి తెగబడిన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు చిట్యాల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పోచంపల్లి సతీష్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం కొత్తపేట గ్రామానికి చెందిన మహ్మద్ రాజ్ మొహమ్మద్ మరియు అతని సోదరుడు అఫ్జల్ ఇద్దరూ కలిసి ఉదయం అదే గ్రామానికి చెందిన కొండేటి రాజేందర్ అనే వ్యక్తి భూమి నుండి నెలిమెల కుమారస్వామికి సంబంధించిన బండి బాట కొనుగోలు విషయం మాట్లాడటానికి రాజేందర్ ఇంటికి వెళ్ళారు. అదే సమయంలో నెలిమెల కుమారస్వామి భూమిని కౌలు చేస్తున్న చిగురు నరేష్ అనే వ్యక్తి కూడా అక్కడికి వచ్చాడు. ఆ సమయంలో రాజేందర్ తరపున పెద్దమనిషిగా రాజ్ మొహమ్మద్ మాట్లాడుతూ.. గుంట భూమి ?4 లక్షలకు అమ్ముతారని చెప్పారు. దీనికి కుమారస్వామి తరపున వచ్చిన చిగురు నరేష్ స్పందిస్తూ మేము ?1.8 లక్షలు అయితేనే కొంటాము అంత రేట్ ఎక్కడిది రా అంటూ అక్కడ ఉన్న పెద్దమనుషులను అసభ్య పదజాలంతో దూషించాడు. దాంతో గొడవ పెద్దది కాకూడదనే ఉద్దేశంతో అక్కడ ఉన్న పెద్దమనుషులందరూ అక్కడి నుండి వెళ్ళిపోయారు. పెద్దమనుషుల ముందు జరిగిన ఈ మాటల పట్టింపును మనసులో పెట్టుకున్న చిగురు నరేష్ అనంతరం కొత్తపేట శివారులో రాజ్ మొహమ్మద్ ట్రాక్టర్ నడుపుతుండగా అక్కడికి వెళ్లి రాజ్ మొహమ్మద్‌పై ఒక్కసారిగా కత్తితో దాడికి తెగబడ్డాడు. ఈ దాడిపై సమాచారం అందుకున్న చిట్యాల పోలీసులు తక్షణమే స్పందించి బాధితుడి అన్న అఫ్జల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు చిగురు నరేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అరెస్ట్ చేసిన నిందితుడు చిగురు నరేష్‌ను సోమవారం భూపాలపల్లి కోర్టు ముందు హాజరుపరచగా, కేసు వివరాలను పరిశీలించిన కోర్టు జడ్జి జి.అఖిల నిందితుడికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు నిందితుడిని భద్రత నడుమ పరకాల సబ్ జైలుకు తరలించినట్లు ఎస్ఐ పోచంపల్లి సతీష్ పేర్కొన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడులకు పాల్పడే వారిపై కఠిన చట్ట పరమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

## బెస్ట్ లీడర్ అవార్డు అందుకున్న డాక్టర్ అనితారెడ్డి



**మట్టెవాడ, జూన్ 8 (పీపుల్స్ డైరీ) :** గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అండ్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ వారి బెస్ట్ లీడర్ అవార్డును డాక్టర్ అనితా రెడ్డికి చైర్మన్ డాక్టర్ చక్రవర్తి అందచేశారు. డాక్టర్ అనితారెడ్డి సమాజాన్ని, మనుషులను అవగాహన కార్యక్రమాలతో మార్పు తీసుకొని వస్తున్న తీరు అందరికి స్ఫూర్తినిస్తుందని హ్యూమన్ రైట్స్, కన్స్యూమర్ ప్రొటెక్షన్, ఆంటీ కరప్షన్ పై అవగాహన కార్యక్రమాలు విరివిగా చేపట్టడం యువతలో మార్పు తీసుకొని రావడం వారికోసం ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించడంతో అనితా రెడ్డికి మా సంస్థ తరపున ఈ సర్టిఫికేట్, అవార్డు అందించామని సంస్థ చైర్మన్ చక్రవర్తి తెలిపారు. డాక్టర్ అనితారెడ్డి మాట్లాడుతూ బెస్ట్ లీడర్ అవార్డు లభించినందుకు సంతోషంగా ఉందని, ఆంటీ కరప్షన్ పై ప్రతీ ఒక్కరూ తమతో చేయి కలపాలని పిలుపునిచ్చారు.

## రైతుల బాగుకై నితిన్ పాదయాత్ర



**కేసముద్రం, జూన్ 8 (పీపుల్స్ డైరీ) :** పంట బాగా పండాలి, రైతుకు గిట్టుబాటు ధర రావాలి ఈ ఒక్క డిమాండ్‌తో బాల్యానాయక్ తండ తీగాలవేణికి చెందిన నితిన్ కాలినడకన బయలుదేరాడు. యాదగిరి గుట్ట స్వర్ణగిరి స్వామి సన్నిధి నుంచి ఈ పాదయాత్ర మొదలై హైదరాబాద్ వరకు సాగుతుంది. అన్నదాత పొలంలో పండించిన ప్రతి గింజకు తగ్గ ఫలితం రావాలి. పంట చేతికొచ్చేసరికి దళారులు కొనేసి రైతును మోసం చేయొద్దు. ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చి రైతును ఆదుకోవాలి అనేదే ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశం అని నితిన్ తెలిపాడు. నితిన్ వెంట దారిపొడవునా రైతులు, గ్రామ ప్రజలు నిలబడు తున్నారు. రైతు సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని నిఖిల్ కోరుతున్నాడు.

## కేజీబీవీలో అడ్మిషన్లు ప్రారంభం



**చిట్యాల, జూన్ 8 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ), జూనియర్ కాలేజీలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని స్పెషలాఫీసర్ సుమలత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడవ తరగతిలో 10 సీట్లు ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ లో 20 సీట్లు ఎంపీహెచ్డబ్ల్యులో పది సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలో చిట్యాల కేజీబీవీ ఐఓఈ గా ఎంపిక కావడం జరిగిందని దీనిలో భాగంగా సీఈసీలో జాయిన్ అయిన విద్యార్థులకు న్యాయవాద వృత్తి కోర్సు ప్రవేశ పరీక్షలు అయినటువంటి లాసెట్ క్లాటు వాటికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు నేరుగా కళాశాలకు వచ్చి అడ్మిషన్లు పొందాలని ఆమె తెలిపారు.

### ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపికలో

# అవకతవకలు?

**రాజకీయ ఒత్తిళ్లతో అర్హుల జాబితాలో మార్పులు..**

**అర్హులకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి..**

**శాయంపేటలో లబ్ధిదారుల ఎంపికపై బాధితుల ఆరోపణలు..**



**శాయంపేట, జూన్ 8,(పీపుల్స్ డైరీ) :** ఎస్సీ కార్పొరేషన్ 2025-26 ఆర్థిక సహాయ పథకాల కింద ఎలక్ట్రానిక్ స్కూటీలు, ఆటోలు, పాడి గేదెల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ శాయంపేట మండలానికి చెందిన బాధితులు హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మండలంలోని 18 గ్రామాలకు సంబంధించి 50 యూనిట్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో మొదట ప్రభుత్వ నిబంధనలు, సివిల్ స్కోర్ ఆధారంగా రూపొందించిన అర్హుల జాబితాను స్థానిక రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో మార్చివేశారని వారు ఆరోపించారు. అర్హతలున్న పేదల పేర్లు తొలగించి, పలుకుబడి కలిగిన వ్యక్తులు, ప్రజాప్రతినిధుల అనుచరుల పేర్లు చేర్చినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపి, మార్పులకు గురైన జాబితాను రద్దు చేసి, మొదట రూపొందించిన అర్హుల జాబితా ప్రకారమే లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. అర్హులకు న్యాయం చేయాలని కోరుతూ కొమ్ముల సతీష్ కుమార్, రేణుకుంట్ల భరత్, తుడుం రవీందర్, గజ్జి శంకర్ తదితరులు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.




# సంక్షేమ పథకాలపై అవగాహన పెంచేందుకే గ్రామసభ

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**మొగుళ్లపల్లి, జూన్ 8 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వివిధ అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించగా ముఖ్య అతిథిగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరు కాగా. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ అనే గీతాలాపనతో గ్రామసభను ప్రారంభించారు. రైతులు పంటల మార్పిడి సరైన సమయంలో తగినంత మోతాదులో ఎరువుల వాడకం రక్షిత మంచినీటి వసతి, భూగర్భ జలాల సంరక్షణ, విరివిగా మొక్కలు పెంపకం పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ వాన కాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత అధికారుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ. మొగుళ్ళపల్లి మండలంలోని రైతులకు సన్న రకం వడ్ల వలన కలిగే లాభాలను మండల వ్యవసాయ అధికారి రైతులకు తెలియజేయాలని ఏ సన్న రకాల వడ్లకు బోనస్ లభిస్తుందో వాటిని పండించే విధంగా గ్రామంలోని ప్రతి ఒక్క రైతుకు తెలియజేయాలని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులను ఉద్దేశించి ఇండ్ల పై నుండి విద్యుత్ లైన్ ఉంటే దాన్ని సవరించడమే కాకుండా పంట పొలాల్లో విద్యుత్ వైర్లు దగ్గరగా ఉండడం వలన గాలికి షార్ట్ సర్క్యూట్ అయ్యి పంట నష్టం జరిగే అవకాశం ఉన్నదని విద్యుత్ శాఖ సంబంధిత అధికారులు తక్షణ కర్తవ్యం గా ఎక్కడైతే విద్యుత్ సమస్య ఉందో గుర్తించి సమస్య పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. సాదా బైనామా కింద దరఖాస్తు పెట్టుకున్న అందరిని కూడా పట్టాదారు వచ్చి స్టేట్మెంట్ ఇవ్వకున్న సాదా బయ్ నామ ద్వారా రైతు భరోసా , క్రాఫ్ లోన్ తో పాటు అమ్ముకునే విధంగా వెసులుబాటు కల్పించే విధంగా సాదా బైనామ మీద ఉన్న భూములు కూడా పట్టా చెయ్యాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు ఓటర్ లిస్టులో మన పేరును నమోదు చేసుకో వాలని అందుకుగాను బూతు లెవల్ అధికారితో ఓటర్ నమోదు చేయించుకోని రిసీవ్డ్ కాపీ తీసుకోవాలని ఓటర్ లిస్టులో ఓటు ఉన్నదని అపోహలు చెంది ఊరుకుంటే ఉన్న ఓటు కాస్త పోతుందని సమాజంలో గుర్తింపు ఉండదని సంక్షేమ పథకాలు రావని ఓటర్లకు తెలియజేశారు. రంగాపురం గ్రామ శివారులోని చలివాగుపై బ్రిడ్జికి 50 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని బ్రిడ్జి నిర్మాణంతో డబుల్ రోడ్డు వేసి రేపాక పల్లె మీదుగా కొడవటంచ వెళ్లేందుకు ప్రయాణికులకు జిల్లా కేంద్రం దగ్గరగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జాలి సునీత, ఎంపీడీవో సురేందర్ గౌడ్, ఎంఈఓ లింగాల కుమారస్వామి, చిట్యాల సీఐ మల్లేష్, ఎంపీఓ సుభాష్ చంద్రబోస్, ఆర్ ఐ శివరామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, ఏఎంసి వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగరావు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు పోల్నేని లింగారావు, క్యాతరాజు రమేష్, చాట్ల రవీందర్, ఉప సర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు కోటేశ్వరరావు, మోటే ధర్మారావు, వనం తిరుపతి తిప్పారపు సురేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# 14న అస్మిత ఖేలో ఇండియా బాలికల సైక్లింగ్ పోటీలు



**గణపురం, జూన్ 8 (పీపుల్స్ డైరీ) :** ఈ నెల 14న ములుగు జిల్లా కేంద్రం లో అస్మిత ఖేలో ఇండియా మహిళల బాలికల సిటీ సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. సీనియర్, జూనియర్, సబ్ జూనియర్ విభాగాల్లో పోటీలు జరుగుతాయని అన్నారు. విజేతలకు మెరిట్ సర్టిఫికెట్‌తో పాటు మెడల్స్ అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఈ పోటీల్లో పాల్గొన్నవారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ సైతం అందిస్తామని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు తమ సొంత సైకిల్, ఆధార్ కార్డు జిరాక్స్ తెచ్చుకోవాలని, ఆసక్తి కలవారు ఈ నెల 12 తేదీలోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు సైక్లింగ్ కోచ్ శ్రీరామ్ నంబర్ 8886817492 సంప్రదించాలని కోరారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర



**గణపురం, జూన్ 8 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు ఎండి. చాంద్ పాషా కుమారుడు మహమ్మద్ ఆసిఫ్ వివాహ వేడుకకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే ఆప్యాయంగా ముచ్చటించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ నారా గాని దేవేందర్ గౌడ్, దూడపాక శంకర్,అశోక్, బత్తిని. శంకర్ గౌడ్, యూత్ నాయకుల పోశాల మహేష్ గౌడ్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు చేతుల మీదుగా రాకేష్ మిత్ర ఫౌండేషన ప్రారంభోత్సవం**



**గోవిందరావుపేట, జూన్ 8(పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో ఆదివారంప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు 2003- 2004 సంవత్సర పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు, చెన్నయ్య, జగన్నాథం , రతన్ సింగ్,రామ చంద్రమూర్తి, శ్రీనివాసులు , అనూప్, హుస్సేన్, శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ లావుడియా జోగా,ఉపసర్పంచ్ పెండెం శ్రీకాంత్ విచ్చేశా రు. ఉపాధ్యాయులలో ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, ఉపాధ్యా యులు సదానందం,అలాగే పూర్వ విద్యార్థి తిప్పర్తి రాకేష్, భౌతికం గా మా మధ్యన లేనందున వారి మృతికి సంతాపం తెలియజేస్తూ ఘన నివాళులు అర్పించారు. దాదాపు 22 సంవత్సరాల తర్వాత ఏర్పాటు చేసిన 2003- 2004 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఘనంగా మొదలు పెట్టి దిగ్విజయంగా ముగించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ కుల, మత, లింగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ తారతమ్యాలు లేకుండా ఉండేది స్నేహం ఒక్కటే అని, తరగతి గదిలో మాకు అందరూ సమానమే అని, మీరు కూడా ఎలాంటి వివక్ష లేకుండా ఒకరికి ఒకరు సహాయంగా ఉంటూ, భరోసాగా నిలబడి, మీ స్నేహితులకు అండగా ఉండాలి అన్నారు. అలాగే ఏ రంగంలో అయినా క్రమ శిక్షణ, నిబద్ధత ఉంటేనే విజయం సాధించగలం అని, నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణలతో మీరు ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మీ స్నేహితులు ఎవరైనా కష్టాల్లో ఉంటే ఆదుకోవాలని సూచించారు. ఎదగడం అంటే నీతో పాటు నలుగురిని అభివృద్ధి చేయడం అని అన్నారు. అలాగే విద్యార్థులు మాట్లాడుతూ 22 సంవత్సరాల తర్వాత మేము ఇలా ఒకే వేదిక మీద కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఈ రోజున మేము ఇలా ఉండడానికి మా గురువులు అయిన మీరు మమ్మల్ని నడిపిన తీరు స్ఫూర్తిదాయకం అని, ఉపాధ్యాయులు ఇచ్చిన విద్యతో, క్రమశిక్షణతో, నిజాయితితోనే మేము ఈ స్థాయిలో నిలబడ్డాం అని, ఉపాధ్యాయుల ఆశీర్వాదాలతో మేము ఇంకా ముందుకు సాగి నలుగురికి సహాయం చేసి మా ఉపాధ్యాయుల పేర్లను నిలబెడతామని అన్నారు. అలాగే భౌతికంగా మా మధ్య నుండి దూరం అయిన కీ.శే. తిప్పర్తి రాకేష్ పేరు మీద ఫౌండేషన్ ఏర్పాటు చేసి మా తరగతిలో ఆర్థికంగా వెనుకబాటులో ఉన్న వారికి, బాధలో ఉన్న వారికి అండగా నిలబడతామని అన్నారు. అనంతరం రాకేష్ మిత్ర ఫౌండేషన్ అను పేరుతో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు చేతుల మీదుగా ఫౌండేషన్‌ను ప్రారంభించారు. ఈ ఫౌండేషన్‌కు ఉపాధ్యాయులు తమవంతుగా మొదటగా 3వే ల రూపాయల విరాళాన్ని అందజేశారు. కన్నుల పండుగగా ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం బాల్య స్మృతులతో నిండిపోయింది.



# ఘనంగా ముగిసిన సమ్మర్ బాల్ బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం

**మొగుళ్లపల్లి, జూన్ 8 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని వేములపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించిన సమ్మర్ బాల్ బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం సోమవారంతో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి గ్రామ ప్రథమ పౌరులు ఆరెల్లి రమేష్ హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకే ఇలాంటి సమ్మర్ క్యాంపులు ఉపయోగపడతాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని నింపుతాయనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. అదేవిధంగా కోచ్ గుత్తికొండ సాంబయ్య మాట్లాడుతూ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో విద్యార్థులకు క్రీడా నైపుణ్యాలు పెంపొందించే లక్ష్యంతో ఈ క్యాంపును నిర్వహించినట్లు తెలిపారు. నిపుణులైన కోచ్‌ల పర్యవేక్షణలో బ్యాడ్మింటన్‌లోని బేసిక్ స్ట్రోక్స్, ఫుట్‌వర్క్, సర్వీస్, ఆట నియమాలపై ప్రత్యేక



శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. సర్టిఫికెట్లు, మెమెంటోలు అందుకున్న విద్యార్థుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకున్నామని, బ్యాడ్మింటన్‌పై మరింత ఆసక్తి పెరిగిందని విద్యార్థులు తెలిపారు. గ్రామంలో ఇలాంటి శిబిరాలు మరిన్ని నిర్వహించాలని స్థానికులు కోరారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్ చిరంజీవి, సీనియర్ క్రీడాకారులు పిల్లల మల్లన్న, సారంగపాణి, అనిల్, ప్రకాష్, శ్యామ్, గోపన్న, రెఫరీలు, క్రీడాకారులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, క్రీడా ప్రతినిధులు హాజరయ్యారు.

# పడిపోతున్నా.. పట్టించుకోరా..?

**ఏమాత్రం స్పందించని విద్యుత్ అధికారులు - షాక్ ఇస్తున్న అధికారుల నిర్లక్ష్యం**



**చిట్యాల, జూన్ 8 (పీపుల్స్ డైరీ) :** ఈ మండల కరెంటు అధికారుల తీరు వేరేగా ఉంది. విద్యుత్ శాఖ అధికారుల పర్యవేక్షణ సరిగా లేక ఎన్నో సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ స్తంభాలు గాలి దుమారాలకు విరిగిపోయి వంగిపోవడంతో విద్యుత్ స్తంభాల వల్ల ప్రమాదం కలిగే పరిస్థితిలో ఉన్నాయి. విద్యుత్ శాఖ అధికారులు గ్రామాల్లో విద్యుత్ స్తంభాల పరిస్థితి గురించి పట్టించుకోకపోవడం వలనే వానాకాలంలో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. చిన్న చిన్న మైనర్ రిపేర్లను కరెంటు అధికారులు పట్టించుకోకపోవడంతో వర్షాకాలం రాకముందే కరెంటు కోతలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అలాగే వర్షాకాలంలో వీచే భారీ గాలులకు వర్షాలకు కూలిపోయే ప్రమాదంలో ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తించి కొత్త విద్యుత్ స్తంభాలు అలాగే జోల పడిన వైర్లను సరిచేసి కరెంటు ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన మండల అధికారుల్లో చలనం లేదని అదేవిధంగా నాయకుల్లో పట్టుదల లేకుండా పోయాయని అందుకే మండలంలో కరెంటు సమస్యలు అనేకం ఉన్నాయని వినియోగదారులు ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పురాతన వంగిన శిథిలమైన పాత స్తంభాలను తొలగించి వాటి స్థానంలో నూతన కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ జూన్ నెల నుండి ప్రారంభమైన వర్షాకాలంలో పాత కరెంటు స్తంభాల వలన ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కానీ కొత్త స్తంభాల ఏర్పాటు విషయంలో ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో మండలంలో కరెంటు సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయి. ముఖ్యంగా దళిత కాలనీ వాడలలో కరెంటు సమస్యలతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని ఈ మండల కరెంటు సమస్యలపై రాష్ట్రస్థాయి ప్రజాప్రతినిధులు అధికారులకు ఫిర్యాదు చేసే యోచనలో ప్రజలు వినియోగదారులు ఉన్నట్లు తెలుస్తుంది. కరెంటు సమస్యలపై ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న మండల కరెంటు అధికారుల పనితీరుపై మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల ప్రజలు నివసించే ప్రాంతాలతో పాటు వ్యవసాయ భూముల్లో ఉన్న వంగిన కరెంటు స్తంభాలతో జోల పడిన వైర్లతో రైతన్నలు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాబోయే వర్షాకాలానికి ముందే గ్రామాల్లో ఉన్న కరెంటు సమస్యలపై అప్రమత్తం కావలసిన అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా ఉండడంతో వర్షాకాలంలో ప్రజలు రైతులు కరెంటు సమస్యలతో ప్రతిసారి ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుంది. మండలానికి ఆయువుపట్టుగా ఉన్న మండల కేంద్రంలోని కరెంటు సమస్యలను ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కూడా పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రంలోనే పరిస్థితి ఇలాగ ఉంటే మారుమూల గ్రామాల్లో ఇంకా ఏ విధంగా కఠినమైన పరిస్థితి ఉంటుందో కరెంటు అధికారుల నిర్లక్ష్యమైన పని విధానంతో అర్థమవుతుంది. అసలు కరెంటు సమస్యలు మండలంలో ఈ అధికారులకు కనబడట్లేదా వినపడట్లేదా అనే విధంగా ఉంది. ఇటీవల మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంట గల పాత 11 కెవి విద్యుత్ లైన్ పోల్స్ సమస్యాత్మకంగా ఉంటే మరమ్మత్తులు చేపట్టి విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి పాత లెవెన్ కెవి విద్యుత్ లైన్ పోల్స్ వాహనాలకు తగులుతూ ప్రమాదాలకు కారణమవుతున్నందున పాత పోల్స్ తొలగించి వాటి స్థానంలో కొత్త పోల్స్ ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మండల కేంద్ర ప్రజలు కరెంటు అధికారులను అభినందించారు. ఈ క్రమంలో మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో దాదాపు గత 90 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన కరెంటు స్తంభాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పాత వాటి స్థానంలో కొత్త కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని రామ్ నగర్ ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా కోరుతున్నారు. అదే విధంగా ఇండ్ల పైనుండి కరెంటు వైర్లు ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని కాలనీ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కానీ కాలనీ ప్రజల కరెంటు సమస్యలను విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు రామ్ నగర్ కాలనీ సమస్యలను పట్టించుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దళిత కాలనీ కాబట్టే ఇంత నిర్లక్ష్య మా అని ప్రజలు పలు విమర్శలు చేస్తున్నారు. అలాగే ఇంకా కొన్ని నూతన కరెంటు స్తంభాలు సైడ్ డ్రైనేజీ కాలువలు అవసరం ఉండ గా వాటి ఏర్పాటుకు ప్రజా ప్రతినిధులు అధికారులు చర్యలు తీసు కోవాలని ప్రజలు కోరుతున్నారు. కొన్ని కరెంటు స్తంభాల మధ్య వైర్లు జోలపడి నిర్లక్ష్యంగా ఉన్నాయి. వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత 90 సంవత్సరాల క్రితం కాలనీలోని కొన్ని ఇండ్ల లోపల కరెంటు స్తంభాలను ఏర్పాటు చేయడం వలన ఆ ఇండ్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరెంటు షాక్ అధికారులు మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న సమస్యాత్మకంగా ఉన్న పాత స్తంభాలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేసిన విధంగానే రాంనగర్ కాలనీలో కూడా పాత స్తంభాలను సమస్యగా ఉన్న విద్యుత్ పోల్స్ ను తొలగించి కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. కొన్ని విద్యుత్ స్తంభాలు కాలనీ ప్రజల ఇండ్ల ఆవరణంలోనే ఉన్నాయి ముఖ్యంగా వర్షాకాలంలో ఆ ఇండ్ల మొత్తానికి కరెంటు షాక్ వస్తుందని దాంతో కాలనీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు ఉన్నా కూడా రాంనగర్ దళిత కాలనీ కాబట్టి ఎవరు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. కాలనీ కరెంటు సమస్యలను పట్టించుకోని పక్షంలో ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే రాష్ట్ర ప్రభుత్వానికి పోలీస్ యంత్రాంగానికి మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసే యోచనలో ప్రజలు ఉన్నట్లు సమాచారం. నాయకులు ఎన్నికల సమయంలో మాత్రమే కాలనీకి వచ్చి అచ్చిరాని ఎన్నికల హామీలు ఇచ్చి ఓట్లు దండుకుంటారు తప్ప కాలనీ ప్రజల సమస్యల పరిష్కారానికి పనులు చేయడంలో మాత్రం వెనుకడుగు వేస్తారు అనే విమర్శలు ఉన్నాయి. ఒకవైపు ప్రభుత్వం గ్రామాల్లో ఎటువంటి ప్రజా సమస్యలు లేకుండా ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు పనిచేయాలని చెబుతున్న మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీకి మాత్రం ఇది వర్తించడం లేదు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు కరెంటు శాఖ అధికారులు నాయకులు స్పందించి కాలనీ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



## ఏన్కూరు పిహెచ్‌సి సందర్శన

**ఏన్కూరు, జూన్ 8 (పీపుల్స్ డైరీ) :** కల్లూరు డివిజన్ ఉప ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రదీప్ బాబు సోమవారం ఏన్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించినారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రదీప్ బాబు మాట్లాడుతూ వైద్య సిబ్బంది అందరూ కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా ల్యాబ్ రికార్డులను ఫార్మసీ రికార్డును, గర్భిణీ స్త్రీల నమోదు రిజిస్టర్ను పరిశీలించారు. నెలల వారీగా నమోదైన గర్భిణీ స్త్రీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలను పెంచాలని సూచించారు. అదేవిధంగా వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, గతంలో అధికంగా డెంగ్యూ కేసులు వచ్చిన గ్రామాలను గుర్తించి తగిన పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంబి వైద్యాధికారులు డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ నాగమణి , మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ విజయవంతం



**పినపాక, జూన్ 8(పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతిప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం పినపాక మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించబడ్డాయి. మండలంలోని తోగ్గూడెం గ్రామపం చాయతీలో సర్పంచ్ పూనెం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన గ్రామసభ కు ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి ఎ.తాతారావు హాజర య్యారు. ఈ సభకు హాజరైన ఎంపీఓ శ్రీనివాస్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కొరకు 99 రోజుల ప్రగతి ప్రణాళిక అమలు చేస్తుందన్నారు. ప్రజలందరి సహకా రంతోనే ఇది సాధ్యపడుతుందన్నా రు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే పథకాలు చేరేలా చూస్తామన్నారు. వచ్చేది వానకాలం కావున సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపాటించాలన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలకు అండగా ఉండాలని కోరారు. ఈ గ్రామసభలో ప్రజలు గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా వాటిని సాధ్యమైనం త త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శి ఎ.సంధ్యారాణి, ఉప సర్పంచ్ అచ్చా నవీన్, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు డొంకెల సాంబశివరావు, చిట్టిమల్ల సతీష్ చారి , సల్లూరి లక్ష్మయ్య, కొంపె ల్లి మల్లేష్ గౌడ్,గంగరబోయినరామకృష్ణ , వడ్డే వినోద్,పసల రాము,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలి

**రూ.97 లక్షల సుడా నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన పశు వైద్యశాల భవనం ప్రారంభం**

**రఘునాథపాలెం మండలం వి.వి.పాలెంలో పర్యటించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం, జూన్ 8 (పీపుల్స్ డైరీ) :** భావితరాలకు ఉపయోగపడేలా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులను అత్యుత్తమ నాణ్యతతో అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలం వి.వి.పాలెం గ్రామంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి రూ.97 లక్షల సుడా నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన పశు వైద్యశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... వి.వి.పాలెం గ్రామంతో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందని తెలిపారు. 1982లో దివంగత ఎన్టీఆర్‌తో కలిసి తొలిసారిగా ఈ గ్రామానికి వచ్చినట్లు గుర్తు చేశారు. ఎన్టీఆర్ ప్రభుత్వ కాలంలో ఎత్తిపోతల పనులు చేపట్టామని, అనంతరం ప్రతి ప్రభుత్వ హయాంలోనూ గ్రామ అభివృద్ధికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే గ్రామాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంత్రి సూచించారు. జిల్లా పశు వైద్యశాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని ఆర్డీవోను ఆదేశించినట్లు చెప్పారు. పేదల్లో అత్యంత పేదలకు గృహ స్థలాలు అందించేందుకు అవసరమైన భూమిని గుర్తించాలని సూచించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ... మండల ఉపకేంద్ర స్థాయి లో పశు వైద్యశాల భవనం వి.వి.పాలెంలో నిర్మించడం ఈ ప్రాంత ప్రాధాన్యతను తెలియజేస్తోందన్నారు. వరికి ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పశు సంపద రైతులకు ఆర్థిక బలాన్ని అందిస్తుందని, పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ భవనం పూర్తి స్థాయిలో ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా పశు వైద్యశాలకు పరిసర ఐదు, ఆరు జిల్లాల్లో మంచి గుర్తింపు ఉందని, కొన్ని మరమ్మతుల కోసం ప్రతిపాదనలు అవసరమని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు భూమి వినియోగం సమర్థవంతంగా ఉండాలని సూచించారు. పాఠశాలల కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ స్థలాల్లో లేదా వినియోగంలో లేని ప్రభుత్వ భవనాలను మరమ్మతులు చేసి ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.పురంధర్, వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్, తహసీల్దార్ శ్వేత, సర్పంచ్ కాపా ఆదినారాయణ, ఉప సర్పంచ్ గుగులోతు ప్రవీణ్ నాయక్, ఆత్మ చైర్మన్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.





# రుణమాఫీ వర్తించక గిరిజన రైతుల ఆందోళన

## సమస్య పరిష్కారం కాకుంటే పోరాటం ఉధృతం చేస్తాం: భూక్యా వీరభద్రం

**ఏన్కూర్, జూన్ 8 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ తమకు వర్తింపజేయకపోగా, వడ్డీ భారం పెంచి బ్యాంక్ అధికారులు ఒత్తిడి తెస్తున్నారని ఆరోపిస్తూ గిరిజన రైతులు సోమవారం ఆందోళనకు దిగారు. మూలపోచారం, రాంనగర్ తండా, నెమలిపురి, రంగాపురం గ్రామాలకు చెందిన భారీ సంఖ్యలో గిరిజన రైతులు తిమ్మారావుపేటలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తిమ్మారావుపేట సెంటర్ నుండి బ్యాంకు వరకు ర్యాలీగా బయలుదేరి ప్రదర్శన నిర్వహించారు. గతంలో పోడు భూమి హక్కు పత్రాల ఆధారంగా తీసుకున్న రూ. 25,000 రుణం, వడ్డీతో కలిసి ప్రస్తుతం రూ. లక్షకు పైగా పెరిగింది. అయితే, ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ ఈ రైతులకు వర్తించలేదు. దీనికి తోడు బ్యాంకు అధికారులు రుణం చెల్లించాలంటూ రైతులపై తీవ్ర ఒత్తిడి తేవడంతో, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ, గిరిజన రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ఈ సమస్యపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మర్చిపోయి, గిరిజనులను విస్మరించడం సరికాదని ఆయన హెచ్చరించారు. అనంతరం రైతులు బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన మేనేజర్, రైతుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే, ఫోన్ ద్వారా రీజనల్ మేనేజర్‌తో భూక్యా వీరభద్రం మాట్లాడి, వెంటనే రుణమాఫీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ బాలాజీ, సీపీఎం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, ఏర్పుల రాములు, భూక్యా లక్ష్మ, ఇటికాల లెనిన్, రైతు సంఘం నాయకులు నండూరి శ్రీనివాసరావు, గుడ్ల వెంకటేశ్వర్లు, కొంగర సుధాకర్, మాదపాటి మల్లికార్జునరావు, వలపాల నరసింహారావుతో పాటు పోడు రైతులు బోడ రఘు, కోరం రాంమూర్తి, చీమల రాములమ్మ, ఇరప్ప భారతమ్మ, లాకావత్ రామీ, గూగుల్ హోలీ, రంగమ్మ, సమత, అచ్చమ్మ, గురవమ్మ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా దర్బార్‌లో వచ్చిన ప్రతి న్యాయబద్ధమైన సమస్యను పరిష్కరిస్తాం

## ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి





**ఖమ్మం, జూన్ 8 (పీపుల్స్ డైరీ) :** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి త్వరితగతిన పరిష్కారం చూపించడమే ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక-99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో 14 క్లస్టర్లను ఏర్పాటు చేసి ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటికే 13 క్లస్టర్లలో విజయవంతంగా కార్యక్రమాలు పూర్తయ్యాయని తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 15 డివిజన్లకు సంబంధించి చివరి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, ఈరోజు మాత్రమే సుమారు 3,500 దరఖాస్తులకు పైగా రానున్నట్లు తెలిపారు. చివరి దరఖాస్తు స్వీకరించే వరకు తాను స్వయంగా ఇక్కడే ఉండి ప్రజల వినతులు స్వీకరిస్తానని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాన ప్రాధాన్యంతో అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు. అనంతరం మూడవ, నాలుగవ విడతల్లో కూడా ఇళ్ల మంజూరు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని స్పష్టం చేశారు. ప్రజా దర్బార్ కార్యక్రమాల ద్వారా ఇప్పటి వరకు 21,536 దరఖాస్తులు అందాయని, అందులో అత్యధికంగా 9,731 దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల కోసమే వచ్చాయని తెలిపారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన ప్రతి దరఖాస్తును బాధ్యతాయుతంగా పరిశీలించి పరిష్కరించేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని మంత్రి తెలిపారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో నేడు ప్రజా దర్బార్ లో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 5 వేల మంది వరకు ప్రజలు దరఖాస్తు సమర్పించేందుకు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులు నాగమణి, రోజా మాట్లాడుతూ... గతంలో సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో తమ కుటుంబాల కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డి.ఎఫ్.ఓ. అనూజ్ అగర్వాల్, ఎదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, వైస్ చైర్మెన్ నవీన్, మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ప్రజలు, తదితరులున్నారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**ఖమ్మం, జూన్ 8 (పీపుల్స్ డైరీ) :** ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. సోమవారం కూసుమంచి మండలంలోని రాజుపేట, గట్టు సింగారం గ్రామాల్లో పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. రాజుపేట గ్రామంలో వనాపురం సుభద్ర, దాసరి భద్రయ్య, కోట వీరారెడ్డి, సంద్ర ఎల్లమ్మ, గట్టు సింగారం గ్రామంలో గుంటి దుర్గా, గుడిపల్లి వెంకట నరసమ్మ, దివ్వల రమేష్, గుడిపల్లి జ్యోతి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఇళ్లు నిర్మించుకుని గృహప్రవేశం చేసిన కుటుంబాలకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, తదితరులున్నారు.

## న్యాయవాద రక్షణ చట్టం అమలు చారిత్రాత్మకం

### ఖమ్మం కోర్టులో కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు

**ఖమ్మం, జూన్ 8 (పీపుల్స్ డైరీ) :** న్యాయవాదుల భద్రత, వృత్తి గౌరవ పరిరక్షణకు కీలకమైన న్యాయవాద రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేసిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం ఖమ్మం జిల్లా కోర్టు ఆవరణలో ఖమ్మం కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. న్యాయవాదుల చిరకాల వాంఛగా ఉన్న ఈ చట్టం అమల్లోకి రావడం న్యాయ వ్యవస్థ బలోపేతానికి దోహదపడుతుందని పలువురు న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమానికి ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎడ్లపల్లి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. న్యాయవాదులపై పెరుగుతున్న దాడులు, బెదిరింపులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం అవసరం చాలా కాలంగా ఉందని, ఆ అవసరాన్ని గుర్తించి న్యాయవాద రక్షణ చట్టం అమలు దిశగా చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనీయులని పేర్కొన్నారు. ఈ చట్టం న్యాయవాదులకు భద్రత కల్పించడమే కాకుండా న్యాయ వృత్తి గౌరవాన్ని మరింత పెంచుతుందని అన్నారు. అనంతరం పలువురు కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాదులు మాట్లాడుతూ... ప్రజలకు న్యాయం అందించడంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని న్యాయవాదులందరి తరఫున తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్ధన్, కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాదులు కర్లపూడి శ్రీనివాసరావు, బత్తుల బసవ పున్నయ్య, మలీదు నాగేశ్వరరావు, రావూరి నరసింహారావు, ఏజీపీ రత్నాకర్, హేమంత్, కేఎల్ఎన్ శాస్త్రి, మోజెస్ క్రిస్టఫర్, ఇమ్మడి లక్ష్మీనారాయణ, ఎస్వీ రమణ, ఎస్.కె లతీఫ్, శేషగిరి, మద్దెల వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ గుప్తా, గురు కృష్ణ, కోటి, దానయ్య, శేఖర్, డోన్వన్ వెంకీయా, నరసింహారావు, రాకేష్, మహిళా న్యాయవాదులు జాలావతి, ఆవుల అనురాధ, పద్మావతి, దేవరకొండ కళ్యాణి తదితరులున్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com